www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.


పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 145 | ఆదివారం | 23, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



# సీట్లు పెంచొద్దు!

- ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి
- బీహార్ రూపాయి చెల్లిస్తే రూ. 6.06 పైసలు, మధ్య ప్రదేశ్ రూ. 1.73 పైసలు వెనక్కు పొందుతున్నాయి
- కర్ణాటకకు కేవలం 14 పైసలు, తెలంగాణకు 41 పైసలు, కేరళకు 62 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి
- జనాభా దామాషా ప్రాతిపదిక పునర్విభజను దక్షిణాది వ్యతిరేకిస్తోంది
- ఖజానాకు మనం పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ తక్కువ మొత్తాన్ని పొందుతున్నాం
- 25 ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో ఎటువంటి మార్పు తీసుకురావద్దు.
- నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

చెన్నై,మార్చి22(వార్త వేదిక సూర్య): నియోజకవర్గాల పునర్విభజనపై మనందరిని ఏకతాటిపై తెచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి గౌరవ స్టాలిన్‌కు ప్రత్యేక అభినందనలు. పునర్విభజనపై మనం అభిప్రాయాలను పంచుకోవాలి. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నా.. ఇక్కడ నా అభిప్రాయాలను మీతో పంచుకుంటున్నా. ప్రస్తుతం దేశం పెద్ద సవాల్‌ను ఎదుర్కొంటోంది. బీజేపీ జనాభా జరిమానాల విధానాన్ని కొనసాగిస్తోంది. 1971లో జనాభాను నియంత్రించాలని దేశం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దాన్ని అమలు చేస్తే ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమయ్యాయి.

దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించాయి.. జీడీపీ, తలసరి ఆదాయం, వేగంగా ఉద్యోగాల కల్పన, మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయి.. దేశ ఖజానాకు మనం పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ తక్కువ మొత్తాన్ని పొందుతున్నాం. తమిళనాడు పన్నుల రూపంలో కేంద్రానికి రూపాయి చెల్లిస్తే 29 పైసలే వెనక్కి వస్తుంటే... ఉత్తర ప్రదేశ్‌కు రూపాయికి రెండు రూపాయల 73 పైసలు వెనక్కి వెళుతున్నాయి. బీహార్ రూపాయి చెల్లిస్తే రూ. 6.06 పైసలు, మధ్య ప్రదేశ్ రూ. 1.73 పైసలు వెనక్కు పొందుతున్నాయి.. కర్ణాటకకు కేవలం 14 పైసలు, తెలంగాణకు 41 పైసలు, కేరళకు 62 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు.. పన్ను చెల్లింపులు క్రమంగా తగ్గిస్తోంది. చివరకు జాతీయ ఆరోగ్య మిషన్ కేటాయింపుల్లోనూ ఉత్తరాది రాష్ట్రాలకే 60 నుంచి 65 శాతం నిధులు దక్కుతున్నాయి. మనది ఒకే దేశం.. మనం దానిని గౌరవిస్తాం.. కానీ ఈ పునర్విభజనను మనం అంగీకరించం.. ఎందుకంటే ఇది దక్షిణాది రాష్ట్రాల రాజకీయ కుదింపు.. మంచి ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలను ఈ ప్రక్రియ శిక్షిస్తోంది. ఈ అసమగ్రమైన పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా మనం బీజేపీని అడ్డుకోవాలి. నా మొదటి పాయింట్... సీట్లు పెంచొద్దు.. ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి. 1976లో ఇందిరా గాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అలానే పునర్విభజన చేపట్టింది.

లేకుంటే రాష్ట్రాల మధ్య రాజకీయ తేడాలు (అసమతౌల్యాలు) వచ్చేవి. 2001లో ప్రధానమంత్రి వాజ్‌పేయీ నేతృత్వంలోని ప్రభుత్వం పునర్విభజన ప్రక్రియను అలానే ప్రారంభించింది. లోక్‌సభ సీట్లను అదే సంఖ్యలో ఉంచుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అదే విధంగా చేయగలరా? నా రెండో పాయింట్... జనాభా దామాషా ప్రాతిపదిక పునర్విభజను దక్షిణాది వ్యతిరేకిస్తోంది. బీజేపీ ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలైన మనం రాజకీయ గళం కోల్పోతాం. మనల్ని ఉత్తరాది ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించివేస్తుంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు దేశంపై ఆధిపత్యం చలాయిస్తాయని ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారు. ఏ పరిస్థితుల్లోనూ మనం దీనికి అంగీకరించకూడదు. బీజేపీ అనుసరిస్తున్న ఈ విధానానికి వ్యతిరేకంగా దక్షిణాది ప్రజలు, పార్టీలు, నాయకులు ఏకం కావాలి. మూడో పాయింట్. ప్రొరేటా విధానాన్ని అంగీకరించలేం. ప్రొరేటా విధానం కూడా దక్షిణాదికి నష్టమే కలిగిస్తుంది.. ప్రొరేటా ప్రక్రియ కూడా రాజకీయ అంతరాలను పెంచుతుంది. ప్రొరేటా విధానాన్ని పాటిస్తే సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుంది. ఒక్క సీటు కూడా తేడాను చూపుతుంది.

ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన దేశంలో ఉంది. కాబట్టి ప్రొరేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుంది.

## బీజేపీపై విషం కక్కడమే

- పునర్విభజనకు అనుసరించాల్సిన విధి విధానాలు ఖరారు కాలేదు
- నియమ నిబంధనలు రూపొందించనే లేదు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తీసుకువచ్చేందుకు కుట్రలు
- కాంగ్రెస్ సరికొత్త కుట్ర
- మోదీకి దేశహితమే సర్వప్రథమం
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి



హైదరాబాద్,మార్చి22(వార్త వేదిక సూర్య): చెన్నైలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీని వ్యతిరేకించే పక్షాలు- కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, కమ్యూనిస్టులు సమావేశమవడం.. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా ఉంది. అసలు నియోజకవర్గాల పునర్విభజనకు అనుసరించాల్సిన విధి విధానాలు ఖరారు కానే కాలేదు, నియమ నిబంధనలు రూపొందించనే లేదు, కానీ దక్షిణాదికి అన్యాయం జరుగుతుందంటూ ఈ పార్టీలు

మిగతా 2లో..

## అది మాఫియా ముఠా సమావేశం

- చెన్నై సమావేశంపై కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,మార్చి22(వార్త వేదిక సూర్య): చెన్నైలో జరిగిన మాఫియా ముఠా సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనుకొనే హాజరయ్యాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేననే విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించాలి. ఆ సమావేశంలో పాల్గొన్న పార్టీలన్నీ అవినీతికి పాల్పడ్డవే. పలు కుంభకోణాల్లో ఇరుక్కుపోయాయని ఆరోపించారు. రూ. 1,000 కోట్ల మద్యం కుంభకోణానికి పాల్పడిన అవినీతిమయ డీఎంకేకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చేందుకు తమిళనాడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు స్టాలిన్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆ సమావేశానికి హాజరైన పార్టీలన్నీ బీజేపీని బద్నాం చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పటి వరకు ప్రక్రియ ప్రారంభం కాలేదని, నియమ నిబంధనలు

మిగతా 2లో..

## బ్యాంకు ఉద్యోగస్తుల సమ్మె వాయిదా..?




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ ఈ నెల 24, 25 తేదీల్లో ది యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ యూఎఫ్ బీయూ, సమ్మె చేస్తామని ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అయితే, యూఎఫ్‌బీయూ,

మిగతా 2లో..



## నన్ను వోడగొట్టి ఇంట్ల కూర్చోబెట్టిండ్రు కదా?

- నేను ఎక్కడికి రావాలె?
- కత్తి ఒకనికి ఇచ్చి యుద్ధం ఒకరిని చేయమంటే ఎట్లా అయితది ?
- మనం ఇచ్చిన కరెంటు ఎటు పోయింది ?
- మనం ఇచ్చిన మిషన్ భగీరథ తాగునీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ?
- తెలంగాణకు ప్రధాన శత్రువే కాంగ్రెస్
- ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు
- బిఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్,మార్చి22(వార్త వేదిక సూర్య): పదేండ్ల బిఆర్ఎస్ ప్రగతి పాలనలో జలాలతో అలుగెల్లిన గోదావరి కాళేశ్వరం ప్రాజెక్టులు, కాంగ్రెస్ పాలన తెచ్చిన కరువుతో చెరువులు కుంటలు అడుగంటి ఎడారిగా మారడం పట్ల బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు.

"తలాపున పారుతుంది గోదారి నీ చేను నీ చెలుక ఎడారి"..అని నాటి ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నీటి కష్టాలను వివరిస్తూ, నాటి కవి

మిగతా 2లో..



## రాష్ట్ర వ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,మార్చి22(వార్త వేదిక సూర్య): దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం

మిగతా 2లో..

## రాజీవ్ యువ వికాస పథకానికి నిధుల సమస్యనే లేదు

- యువత జీవితాల్లో మార్పు తీసుకురావడానికి రాజీవ్ యువ వికాస పథకం
- ఈ పథకం విజయవంతానికి అధికారులు అంకితభావంతో, పవిత్ర యజ్ఞంలా పనిచేయాలి
- జూన్ 2 నుంచి స్వయం ఉపాధి పథకాల మంజూరి పత్రాలు అందజేస్తాం
- మధ్య దళారీల పైరవీలను ఎక్కడికి అక్కడ కట్టడి చేయండి
- రాజీవ్ యువ వికాస పథకం అమలుపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష
- సమీక్ష సమావేశానికి హాజరైన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,మార్చి22(వార్త వేదిక సూర్య): ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస పథకం ద్వారా యువత జీవితాల్లో మార్పు తీసుకురావడం కోసం అధికారులు అంకితభావంతో పని చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్దేశించారు.

శనివారం అసెంబ్లీ కమిటీ హాల్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రాజీవ్ యువ వికాస పథకం అమలు గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 59 వేల మంది పైగా ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, ఉద్యోగాలు రానటువంటి యువత వారి కాళ్ళ మీద వారు ఆర్థికంగా నిలబడటానికి రాజీవ్ యువ వికాస పథకం ద్వారా స్వయం ఉపాధి పథకాలు అందించాలని

మిగతా 2లో..

## దక్షిణాది రాష్ట్రాలకు వివక్ష కొత్త కాదు

- దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి
- దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం మనమందరం భారతీయులం
- నష్టంపై మాట్లాడకుంటే చరిత్ర మనల్ని క్షమించదు
- చెన్నైలో జరుగుతున్న డీలిమిటేషన్ సదస్సులో ప్రసంగించిన కేటీఆర్



చెన్నై,మార్చి22(వార్త వేదిక సూర్య): కేసీఆర్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలపాటు తెలంగాణ ఉద్యమం నడిపించారు. మెజారిటీ నియంతృత్వం మందబలం ఉన్నప్పుడు జరిగే నష్టాలు మా తెలంగాణ ప్రజలకు తెలుసు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఢిల్లీలో ఉన్న మంద బలంతో పాటు, సమైక్యరాష్ట్రంలోని మెజార్టీ నాయకత్వం పైన పోరాటం చేసి 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నాము. దీనివల్లనే 14 సంవత్సరాల పట్టింది.. అనేక

మిగతా 2లో..

## పనిచేసే నేతల చేతులు కట్టేశారు

- త్వరలో కొత్త బీజేపీ అధ్యక్షుడు
- ఒక అధ్యక్షుడు సొంత గ్రూపును తయారు చేసుకొని పార్టీకి నష్టం చేశారు
- పార్టీ కొత్త అధ్యక్షుడు ముఖ్యమంత్రితో రహస్య చర్చలు నిర్వహించవద్దు
- మంచి నాయకుల చేతులను కట్టిపడేశారు
- బీజేపీ రెబల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్,మార్చి22(వార్త వేదిక సూర్య): "తెలంగాణ బీజేపీకి ఈసారి రబ్బర్ స్టాంప్‌ను కాకుండా పార్టీని జనంలోకి తీసుకువెళ్లే వారిని నియమించాలి. కొత్త అధ్యక్షుడు సీఎంతో రహస్య సమావేశం నిర్వహించకూడదు. సీనియర్లకు పార్టీలో గుర్తింపు లేకుండా పోయింది. మంచి నాయకుల చేతులు కట్టేశారు. పార్టీ నేతలకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో పార్టీ విజయం ఖాయం" అని బీజేపీ రెబల్

మిగతా 2లో..

## భట్టి ది కరెక్టా.. మంత్రి వెంకట్ రెడ్డిది కరెక్టా?

- ఏది కరెక్టో క్లారిఫై చేయండి.
- అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్,మార్చి22(వార్త వేదిక సూర్య): ఆర్ అండ్ బి మంత్రి మా ప్రశ్నకు సమాధానం కొంచెం బాధ్యతగా ఇస్తే బాగుంటుంది. అధ్యక్షా.. మేం అడిగిన ప్రశ్న... రోడ్లు భవనాల శాఖ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రోడ్లు వేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏమైనా ఉన్నదా?

మా ప్రశ్నకు లేదండీ అని సమాధానం ఇచ్చారు. ఇది వ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ బుక్. ఇందులో 40శాతం ప్రభుత్వ నిధులతో, 60శాతం ప్రైవేట్ డెవలపర్ల పెట్టుబడితో రహదారులను అభివృద్ధి చేస్తాం.. అని మంత్రి బడ్జెట్ లో స్పష్టంగా చెప్పారు. ఇదే విషయంమీద అసెంబ్లీలో ప్రశ్న అడిగితే ఆర్ అండ్ బీ మంత్రి లేదండీ అని చెప్పారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం బాధ్యతగా సమాధానం ఇవ్వాలి. లేదండీ, ఉత్పన్న కాదు అనడం సరైంది కాదు. ఇది బాధ్యతా రాహిత్యం. ప్రభుత్వం హ్యాం మోడల్ లో ప్రభుత్వం 40 శాతం, ప్రైవేటు 60శాతం పెట్టుబడులతో అని బడ్జెట్లో చెప్పారు. నిన్న మంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ 60 శాతం గవర్నమెంటు అని చెప్పారు, భట్టి బడ్జెట్ బుక్కులో మాత్రం 60 శాతం ప్రైవేటు అని ఉన్నది. ఏది క్లారిటీ, భట్టి ది కరెక్టా, మంత్రి వెంకట్ రెడ్డి రిది కరెక్టా? ఏది కరెక్టో క్లారిఫై చేయండి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్,మార్చి 22, (వార్త వేదిక సూర్య): మహ్మద్ గూడ లోని నాలాను కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల శనివారం వివిధ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ...నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి నాలా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బంది జరిగిందా అని ఆరా తీశారు ఈ సందర్భంగా ప్రజలకు ఆమె నాలాలలో ఎలాంటి చెత్త వేయొద్దని విజ్ఞప్తి చేశారు చెత్త వేయడం ద్వారా నాలాలలో కురుకపోయి వర్షాలు కురుస్తున్నప్పుడు మురుగు నీరు వెళ్ళక పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇండ్లకు రివర్స్ వస్తున్నాయని ప్రజలే ఇబ్బంది పడతారని అన్నారు చెత్త రోడ్డుపైన, నాలాలలో కాకుండా ఇంటికి వచ్చే చెత్త బండ్లకు ఇవ్వాలని పిలుపునిచ్చారు బయట చెత్త వేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి, ఏ ఈ కౌశిక్,బి అర్ ఎస్ నాయకులు జాకీర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తా..

**- కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్**

సికింద్రాబాద్ మార్చి 22(వార్త వేదిక సూర్య): స్థానిక ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానాని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలో ఎఆర్ కె నగర్ లోని జరుగుతున్న నాలా క్లీనింగ్ పనులను డిసి సుభాష్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డిఈ తిరుపతి, ఎఈ లావణ్య తో



కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలురాజేష్ తదితరులు పాల్గొన్నారు

## అది మాఫియా ముఠా సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించలేదని ఆయన తెలిపారు. ఆరు గ్యారెంటీల హామీల నుండి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రజల దృష్టిని మరల్చేందుకు నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ కేసుల నుండి తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టు చేస్తోందని సంజయ్ అన్నారు. పలు కేసులకు సంబంధించి కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదు. కనీసం వారిని ముట్టుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. డీఎంకే నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ వెళ్లాయని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

(మొదటి పేజీ తరువాయి)

అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగస్తుల సమ్మె వాయిదా..?

(మొదటి పేజీ తరువాయి)

సెంట్రల్ లేబర్ కమిషనర్ మధ్య శుక్రవారం సాయంత్రం సమావేశం జరిగింది. దీనిపై చర్చలు జరిపిన తరువాత రెండు రోజుల దేశవ్యాప్త బ్యాంక్ సమ్మె నిర్ణయాన్ని యూఎఫ్‌బీయూ వెనక్కి తీసుకుంది. ఐదు రోజుల పనిదినాల డిమాండ్ అమలు విషయాన్ని తాను వ్యక్తిగతంగా పరిశీలిస్తానని కేంద్ర కార్మిక కమిషనర్ హామీ ఇచ్చారని చెప్పింది. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో సమ్మెను ఒకటి లేదా రెండు నెలలు వాయిదా వేయా లని తాము నిర్ణయించుకున్నామని పేర్కొంది. తదుపరి రౌండ్ చర్చలు ఏప్రిల్ మూడో వారంలో జరగనున్నాయి. యూఎఫ్‌బీయూ మొదట తీసుకున్న నిర్ణయం ప్రకారం.. సమ్మె జరిగితే మార్చి 22 నుంచి మార్చి 25 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగేది. ఎందుకంటే మార్చి 23న కూడా బ్యాంకులకు సెలవు దినం ఉంది. సమ్మె జరిగితే దీనివల్ల నగదు లావాదేవీలు, చెక్ క్లియరింగ్, చెల్లింపులు, రుణాల ప్రక్రియ వంటి వాటిపై ప్రభావం పడేది. యూఎఫ్‌బీయూలో ఏఐబీఈఏ, ఏఐబీఓసీ, ఎన్‌సీబీఈ, ఏఐబీఓఏ సహా తొమ్మిది బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఉంటాయి.

# నన్ను వోడగొట్టి ఇంట్ల కూర్చోబెట్టిండ్రు కదా?

(మొదటి పేజీ తరువాయి)

సదాశివుడు రాసిన పాటను తిరిగి గుర్తుకుచేసుకునే పరిస్థితులు తలెత్తడం శోచనీయం అన్నారు.

ఎండిన గోదావరి తల్లి కన్నీటి గోసను... కాళేశ్వరం నీళ్ళందక పంటలు ఎండిన రైతన్నల గుండె కోతను.. సభ్య సమాజానికి తెలిపేందుకు.. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్వర్యంలో...రామగుండం నుంచి ఎర్రవల్లి దాకా 200 మందితో కూడిన 180 కిలోమీటర్ల పాదయాత్ర వారం రోజుల పాటు సాగి శనివారం ముగిసింది. ఈ ముగింపు సభ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవల్లిలో జరిగింది.

ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. పోయిన సంవత్సరం ఇదే రోజు నిండు కుండల్లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులు నేడు ఎందుకు ఎండిపోయినాయో.... ఇందుకు కారణం ఎవరు అనే విషయాన్ని సభ్యసమాజానికి తెలియజేసేందుకు కోరుకంటి చందర్ అధ్వర్యంలో పాదయాత్ర చేయడం అభినందనీయం... అని పాదయాత్రలో పాల్గొన్నప్రతీ ఒక్కరినీ కేసీఆర్ అభినందించారు. “ తెలంగాణ ను కొట్లాడి సాధించుకున్నాం. ఎంతో జాగ్రత్తగా నిలబెట్టుకున్నం. ప్రజలు ఏమనుకున్నారో ఏందో కొత్త ప్రభుత్వాన్ని తెచ్చుకున్నరు. అదీ వాళ్లిష్టం. కానీ దాని ఫలితం లోకం చూస్తున్నది. ఇన్నాళ్ళు లేని నీటి గోస ఇప్పుడెందుకు వచ్చినట్టు..? తెలంగాణ కు నీళ్లు ఇవ్వాలనే పాలనా ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లే తెలంగాణకు సాగునీరు తాగునీరు సమస్య వచ్చింది. తెలంగాణలో ఉమ్మడి రాష్ట్ర పాలకులు మొదటి నుంచీ నీటి సమస్యను ఆర్థిక సమస్యగా చూడడం ఒక అవలక్షణంగా మార్చుకున్నారు. గల్ఫ్ లాంటి ఎడారి దేశాల్లో నీళు ండవు. అక్కడి ప్రభుత్వాలు సముద్ర జలాలనుంచి ఉప్పును వేరుచేసి నీటిని శుద్ధి చేసి మంచినీరుగా వాడుకుంటారు. మద్రాస్ లో కూడా నీటి కొరతను అధిగమించేందుకు అటువంటి కార్యాచరణను చేపట్టారు. భౌగోళిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రజల శ్రేయస్సును పరిగణలోకి తీసుకొని ప్రభుత్వాలు పనిచేయవలసి ఉంటుంది. అంతేతప్ప వాటిని ఖర్చుకు లింకు పెట్టి ఆలోచన చేయడం తప్పు. తెలంగాణకు సాగునీరు తాగునీరు అవసరం. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుకు వెనకాడకుండా ప్రజలకు తాగునీరు వ్యవసాయానికి సాగు నీరు అందించాల్సిందే.

తెలంగాణ రాగానే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, వ్యవసాయ స్థిరీకరణ కోసం దృష్టి సారించి పటిష్టమైన కార్యాచరణను అమలు చేసింది. రైతాంగ వ్యవసాయ అభివృద్ధి పాలనా ప్రాధాన్యతాంశంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంచుకుంది.

అందులో భాగంగా .... ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందివ్వడం. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు ఉచితంగా అందించడం. పంట పెట్టుబడి సాయం చేయడం. పండిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడం అనే అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని ఎన్ని కష్టాలొచ్చినా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసింది.

అందుచేతనే పదేళ్లపాటు రాష్ట్ర రైతాంగం ప్రజలు ఎటువంటి బాధలు లేకుండా జీవించారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం వీటిని అందించడానికి ఖర్చు అవుతుందని వెనకాడుతున్నది. ఇది సరికాదు. ఎప్పుడైనా ప్రభుత్వాలే రైతుల దగ్గర భూమి శిస్తులు వసూలు చేసిన సందర్భాలున్నాయి కానీ ఉల్టా ప్రభుత్వమే రైతుకు భరోసా కల్పించే విధంగా పంట పెట్టుబడి అందించిన పరిస్థితి ఈ దేశంలో ఉన్నదా? రైతు సంక్షేమం దిశగా కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచన ఫలితమే. ఈ పరిస్థితులను తెలంగాణ సమాజం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి.మనం ఇచ్చిన కరెంటు ఎటు పోయింది ? మనం ఇచ్చిన మిషన్ భగీరథ తాగునీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ? ఎండాకాలంలో కూడా మత్తడి దునికిన చెరువులు ఇప్పుడు ఎందుకు నీరు లేక ఎండిపోతున్నాయో.. ప్రజలు అర్థం చేసుకోవాలి. పల్లెల నుంచి హైదరాబాద్ వంటి పట్టణాలకు బతకడానికి వచ్చిన పేదలకు నాటి మన ప్రభుత్వం అండగా నిలిచింది. కానీ ఇప్పుడున్న ప్రభుత్వము వాళ్ల ఇండ్లను కూల్చివేస్తున్నది. గోరేటి వెంకన్న లాంటి కవులు రాసిన, గల్లి చిన్నది గరీబోళ్ల కథ పెద్దది వంటి పాటల స్ఫూర్తితో, పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టినం .

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను హైడ్రా పేరుతో కూల్చేస్తుంటే ....కేసీఆర్ అన్నా ఎక్కడున్నావు రావే... రావే...అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కానీ నన్ను వోడగొట్టి ఇంట్ల కూర్చోబెట్టింద్రు కదా.. నేను ఎక్కడికి రావాలె? కత్తి ఒకనికి ఇచ్చి యుద్ధం ఒకరిని చేయమంటే ఎట్లా అయితది ?

కేసీఆర్ ప్రభుత్వంలో పదేళ్లపాటు ప్రశాంతంగా బతికినాము అని తెలంగాణ సమాజం భావిస్తున్నది. ఇప్పుడు తిరిగి మళ్లీ పాదయాత్రలు, ధర్నాలు, కొట్లాటలు మొదలైనయి. తెలంగాణకు ఎప్పుడు ఇగ ఇదే లొల్లా? ప్రశాంతంగా బతుకొద్దా? తెలంగాణ సమాజం ఇకనైనా తెలివిగా ఆలోచన చేయాలి. పాదయాత్రలు కాదు మన మనసుతో యాత్రలు చేయాలి. బుర్రతో ఆలోచనలు చేయాలి. ప్రశాంతంగా ఉన్న తెలంగాణను పాడు చేసుకునే ఆలోచనలు కాకుండా, మన భవిష్యత్తు తరాలను మరింతగా బాగు చేసుకునే దిశగా ఆలోచన చేయాలి.

తెలంగాణకు ప్రధాన శత్రువే కాంగ్రెస్ అని కెసిఆర్ పునరుద్ఘాటించారు.

తెలంగాణ సాయుధ పోరాట కాలం నుంచీ నేటి దాకా పలు సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను కేసీఆర్ సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, వంటేరు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, తో సహా పాద పాదయాత్రలో పాల్గొన్న టిఆర్ఎస్ నేతలు తోపాటు వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీపై విషం కక్కడమే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం వారి దిగజారుడుతనానికి నిదర్శనం. పైకి నియోజకవర్గాల పునర్విభజన అని చెబుతున్నప్పటికీ, వాస్తవానికి వారి ఎజెండా బీజేపీపై విషం కక్కడమేననేది స్పష్టమవుతోంది. తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో గ్యారెంటీల హామీల అమలు వైఫల్యాలతో కాంగ్రెస్, తమిళనాడులో అవినీతి కుటుంబపాలనతో డీఎంకే తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి. అటు బీఆర్ఎస్ అధికారం కోల్పోయి గత పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవలేకపోయింది, ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం పోటీ చేసే ధైర్యం కూడా చేయలేదు.

ఈ నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించి, భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకు ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తీసుకువచ్చేందుకు కుట్రలు పన్నుతున్నాయి. 2014లో నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. వరుసగా మూడోసారి మోదీ అధికారంలోకి రావడమే కాదు, 15 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా, మరో 6 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్డీఏ పక్షాలు అధికారంలో ఉన్నాయి. బీజేపీ రోజురోజుకు విస్తరిస్తూ ఉంటే, కాంగ్రెస్ కుచించుకుపోతుంది. నేడు కేవలం 3 రాష్ట్రాల్లోనే అధికారానికి పరిమితమైంది. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో.. వివిధ ఎజెండాలతో సమాజంలో అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది.

2016లో JNUలో తుక్డే తుక్డే గ్యాంగ్ ను ముందుపెట్టి విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నించి విఫలమైంది. ఆ తర్వాత బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ, రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేసింది. అవేవీ పారకపోవడంతో ఇప్పుడు డీలిమిటేషన్ కింద దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందంటూ కాంగ్రెస్ సరికొత్త కుట్రలకు తెరలేపింది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను ముందు పెట్టి ఉత్తర-దక్షిణ భారతదేశం మధ్య విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే, ముఖ్యమంత్రి స్టాలిన్ కుటుంబపాలనపై తీవ్ర వ్యతిరేకత ఉంది. రూ.700 కోట్ల లిక్కర్ కుంభకోణం సహా వరుసగా స్కాములు బయటపడడం ఆ వ్యతిరేకతను మరింత పెంచుతున్నాయి. ప్రజల మధ్య భావోద్వేగాన్ని రెచ్చగొట్టేందుకు జాతీయ విద్యావిధానంలో త్రిభాషా సూత్రాన్ని చూపి, హిందీని బలవంతాన రుద్దుతున్నారని తప్పుడు కథనాన్ని తీసుకొచ్చారు.

ప్రైవేటు స్కూళ్లలో ఇప్పటికే త్రిభాషా సూత్రం అమలవుతుండడంతో ప్రజలు వాస్తవం అర్థం చేసుకుంటున్నారు. దీంతో డీలిమిటేషన్ లో తమిళనాడుకు, దక్షిణాదికి అన్యాయం అవుతుందన్న మరో కృత్రిమ వాదాన్ని స్టాలిన్ సృష్టించారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు తదితర పక్షాలు తందానా అంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అన్న మా ఆరోపణలు నిజమని మరోసారి నిరూపితమైంది.

బీజేపీకి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి దేశహితమే సర్వప్రథమం. దేశంలో ఏ ఒక్క రాష్ట్రానికి అన్యాయం జరగకుండా అన్ని రాష్ట్రాలను సంప్రదించి, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా, దేశహితమే లక్ష్యంగా డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొస్తారు.

ఈ విషయాన్ని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అనేక సందర్భాల్లో స్పష్టం చేశారు. అయినా, మోదీ ప్రభుత్వం దక్షిణాదికి అన్యాయం చేస్తుందంటూ విమర్శించడం కాంగ్రెస్ తదితర పక్షాల రాజకీయ అవకాశవాదం తప్ప మరొకటి కాదు.

వాస్తవానికి దక్షిణ భారతదేశం పట్ల మోదీ ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఉత్తర-దక్షిణం మధ్య విభజన తీసుకొస్తుంటే.. మోదీ మాత్రం కాశీ తమిళ సంగమం, కాశీ తెలుగు సంగమం వంటి కార్యక్రమాలతో ఉత్తర-దక్షిణ భారతదేశం మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని భారతీయ భాషలకు, సంస్కృతులకు పెద్దపీట వేస్తున్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం చేయాలన్న సంకల్పంతో మోదీ అన్ని రాష్ట్రాలను అభివృద్ధి చేస్తున్నారు.

దీంతో మోదీకి, బీజేపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ జీర్ణించుకోలేక కాంగ్రెస్ తదితర బీజేపీ ప్రత్యర్థులు అర్థంలేని అంశాలను తెరపైకి తీసుకొస్తున్నాయి. ప్రజలెవరూ వీటిని విశ్వసించొద్దని కోరుతున్నాను. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' విధానానికి పెద్దపీట వేస్తున్న మోదీ ప్రభుత్వం, నియోజకవర్గాల పునర్విభజనతోనే కాదు, మరే విషయంలోనే దేశంలో ఏ ఒక్క రాష్ట్రానికి, ఏ ఒక్క ప్రాంతానికి అన్యాయం జరగనీయదని హామీ ఇస్తున్నాను.

## రాజీవ్ యువ వికాస పథకానికి నిధుల సమస్యనే లేదు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్న నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడానికి అధికారులు చాలా నిబద్ధతతో, పవిత్ర యజ్ఞంలా పనిచేయాలని సూచించారు.

రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించడానికి ముందే వనరుల సమీకరణకు సంబంధించి ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకున్నామని, ఈ పథకానికి నిధుల సమస్య కూడా లేదని ఈ సందర్భంగా వివరించారు.

రాజీవ్ యువ వికాస పథకంలో లబ్ధిదారుడికి మంజూరి పత్రం అందజేసినప్పటి నుంచి ఎంపిక చేసుకున్న యూనిట్ ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో స్థిర పడేంత వరకు కావలసిన సహకారాన్ని అందిస్తూ యువత జీవన ప్రమాణాలు పెంచే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. బ్యాంకు మార్జిన్ తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం 9వేల కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెడుతున్నదని, ఈ డబ్బులతో యువత వారి కాళ్ళ మీద వారు నిలబడి తమదైన శైలిలో వ్యాపారంలో రాణించి అభివృద్ధి చెందాలన్నా ప్రభుత్వ ఆలోచన విధానాన్ని వంద శాతం అమలు చేసే విధంగా అధికారుల పనితీరు ఉండాలని సూచించారు.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఈడబ్ల్యూఎస్ శాఖలను సమన్వయం చేస్తూ ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి రాజీవ్ యువ వికాస్ మిషన్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ మిషన్ బాధ్యతలు సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగిస్తున్నట్లు చెప్పారు.

అదేవిధంగా శాఖల వారీగా ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో పర్యవేక్షించడానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియామకం చేయాలని ఆదేశించారు. నిర్దేశించుకున్న ముందస్తు జాబ్ క్యాలెండర్ ప్రకారం ఏప్రిల్ 5లోగా దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేసి ఏప్రిల్ 6 నుంచి మూడు వారాల్లో మండల స్థాయిలో లబ్ధిదారుల ఎంపికకు స్క్రూట్ ని చేయాలని చెప్పారు. ఆ తర్వాత లబ్ధిదారుల జాబితాను జిల్లా కలెక్టర్ కు మండల అధికారులు పంపించాలన్నారు.

కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ వారం రోజుల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా ఇన్చార్జి మంత్రి అనుమతి కోసం పంపించి అప్రూవల్ వచ్చిన తర్వాత లబ్ధిదారులను ప్రకటించాలన్నారు. జూన్ రెండు నాడు స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా మంజూరి పత్రాలను అందజేయాలన్నారు.. జూన్ 2 నుంచి 9 వరకు లబ్ధిదారులకు సంబంధించిన పత్రాలను నియోజకవర్గాల్లో పంపిణీ చేయాలని చెప్పారు. ఆ తర్వాత లబ్ధిదారులకు వ్యాపార మెలకువలకు సంబంధించిన నైపుణ్యం అందించడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్దేశించారు.

ఈ ప్రక్రియలో ఎక్కడ కూడా మధ్య దళారీల పైరవీలు లేకుండా ఎక్కడికక్కడ కట్టడి చేయాలని, లబ్ధిదారుల ఎంపిక చాలా పారదర్శకంగా ఉండాలని సూచించారు.

నిర్దేశించుకున్న కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో వంది శాతం అమలు కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ఉన్నత అధికారులు ఈ శ్రీధర్, శరత్, శ్రీధర్, దివ్య దేవరాజన్, తఫ్సీర్ ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు వివక్ష కొత్త కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమాలు చేయాల్సి వచ్చింది. తమిళనాడు ప్రజల నుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటాము. అస్తిత్వం కోసం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చింది ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించుకోవడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచి లెక్క పనిచేస్తుంది. కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత డిలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాల వలన దక్షిణాదికి అనేక నష్టాలు జరుగుతున్నాయి. దేశ అభివృద్ధి కోసం పని చేసినందువలన ఈరోజు నష్టం జరుగుతుంది

మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు. మందబలం ఉన్నందువలన నియంతత్వం రావద్దు. దేశ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న రాష్ట్రాలకు నష్టం కలిగిస్తూ.. దేశాన్ని వెనక్కి నడుస్తున్న రాష్ట్రాలకి ఈ డిలిమిటేషన్ విధానం లాభం చేకూరుస్తుంది. పరిపాలన ఆర్థిక అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయి కానీ దానివల్లనే తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నాయి. దేశానికి 36% జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి. డీలిమిటేషన్ అంశం కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడానికి పరిమితం కాదు.

ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్రమైన నష్టం జరగబోతుంది. వీటి కేటాయింపుల్లో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉన్నది. ఆర్థిక వనరుల కేంద్రీకృతం జరగడం వలన భవిష్యత్తులోనూ ప్రస్తుతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న నిధుల కేటాయింపులు అన్యాయం మరింతగా పెరుగుతుంది

దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ వివక్ష కొత్త కాదు. కానీ ఈ మధ్యకాలంలో ఈ వివక్ష అన్యాయం మరింత పెరిగింది. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దీన్ని మరింత పెంచేలా డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకువచ్చింది

బీజేపీ సారథ్యంలోని కేంద్రం ఈ విధంగా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై, పుండుపైన ఉప్పురుద్దినట్టుగా వ్యవహరిస్తున్నది. ఇది కేవలం ఉత్తర దక్షిణాది రాష్ట్రాల వ్యవహారం కాదు అభివృద్ధి చెందిన రాష్ట్రాలు ప్రాంతాలకు నష్టం జరుగుతున్న అంశం.కేవలం జనాభా ఆధారంగా సీట్ల పెరుగుదల గనుక జరిగితే దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉన్నది. మనమందరం భారతీయులం. అయితే మనందరికీ ఆయా ప్రాంతాల అస్తిత్వం ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దు.. విభిన్న భాషలు సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమైక్య దేశం అన్న విషయాన్ని మర్చిపోకూడదు. వెనుకబడిన రాష్ట్రాలకు నిధులు ఇచ్చే అంశాన్ని మేము ఏమి వ్యతిరేకించడం లేదు కానీ%ా% నిధుల కేటాయింపుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. 1971 తర్వాత ఉన్న పార్లమెంటు సీట్లు కేటాయింపు తర్వాత జరిగిన జనాభా నియంత్రణ వలన ఈరోజు దక్షిణాదికి నష్టం జరగడం అన్యాయం.

జనాభా నియంత్రణను దేశ అభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమైనందువలన, వారికి ఈరోజు డీలిమిటేషన్లో లబ్ధి జరగడం ఏ విధంగా కూడా సరైంది కాదు. ఇది దేశాన్ని వెనుక వేసిన వాళ్లకి రివార్డు ఇవ్వడం లాంటిది.

## పనిచేసే నేతల చేతులు కట్టేశారు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి త్వరలో కొత్త బీజేపీ అధ్యక్షుడు రానున్నారు. అయితే, ఈ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా? లేక జాతీయ నాయకత్వమా అని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. కొత్త అధ్యక్షుడిని రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే ఆయన రబ్బర్ స్టాంపుగానే ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త అధ్యక్షుడిని జాతీయ కమిటీ నిర్ణయిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. నామినేటెడ్ పోస్టులను సీనియర్ నేతలకు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. గతంలో ఒక అధ్యక్షుడు తన సొంత గ్రూపును తయారు చేసుకొని పార్టీకి చాలా నష్టం చేశారు. కొత్త పార్టీ అధ్యక్షుడు కూడా అదే విధంగా గ్రూపిజానికి పాల్పడితే, పార్టీకి నష్టం జరుగుతుందని, ప్రస్తుతం మంచి నాయకుల చేతులను కట్టిపడేశారని ఆయన విమర్శించారు. సీనియర్ నాయకులకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని అభిప్రాయపడ్డారు. పార్టీ కొత్త అధ్యక్షుడు ముఖ్యమంత్రితో రహస్య చర్చలు నిర్వహించవద్దని సూచించారు.

సీనియర్ నేతలు, కార్యకర్తల మనసులోని మాటనే తాను బయటపెడుతున్నా. పార్టీ నేతలకు చెప్పాలి గానీ మీడియా ముందుకు వెళ్లవద్దని కొందరు చెబుతున్నారు. కానీ పార్టీ పెద్దల దృష్టికి తెచ్చినా పట్టించుకోకపోవడం వల్లే ప్రజల ముందుకు రావాల్సి వచ్చిందని అన్నారు.

సీనియర్ నాయకులను బీజేపీ గుర్తించడం లేదని రాజాసింగ్ ఆరోపించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# చేనేత సంక్షేమానికి 2వేల కోట్లు కేటాయించాలి

**- వనం శాంతికుమార్**

**మోత్కూరు,మార్చి 22 (వార్త వేదిక సూర్య):** చేనేత సంక్షేమానికి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవని, వెంటనే బడ్జెట్ ను.సవరించి, చేనేత అనుగుణంగా నిధులు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శని వారం నాడు మోత్కూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేనేతకు ఉపాధి కల్పిస్తామని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేతన్న కుటుంబాలను ఆదుకుంటా మని మాయమాటలతో అధికారంలోకి నేడు చేనేతకు విస్మరిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, హామీల అమలుకు దాదాపు రెండు వేలకోట్ల రూపాయలు కేటాయించవల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఈ




బడ్జెట్లో కేవలం, రూ 371 రూ..కోట్ల మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని ఆరోపించారు. ఈ బడ్జెట్ తో ఇచ్చిన హామీలు ఏలా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని శాంతికుమార్ డిమాండ్ చేశారు. అధికారం కోసం హామీలు ఇవ్వడం తప్ప, కార్మికులకు ఉపాధి కల్పించి సంక్షేమ పథకాలు అమలు చేయ్యాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. చేనేత ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో కార్మికులను ఆదుకోవల్సిన భాద్యత ప్రభుత్వం పై ఉందని,

అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే బడ్జెట్ సవరించి ఇచ్చిన చేనేత ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి గుండు వెంకటనర్సు, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య నేత ,మండల చేనేత నాయకులు పసునూరి యాదయ్య, తాటి లక్ష్మణ్, రేగోటి శ్రీనివాస్, పసునూరి రమేష్, రవి, పోచం నర్సింహ్మా, జెల్ది సోమయ్య, తవిటి హరినాద్, గుర్రం అంబదాస్, తదితరులు పాల్గోన్నారు.

# ఉపాధి కూలీలకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి : సిర్పంగి స్వామి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**

**వలిగొండ మార్చి 22 (వార్తా వేదిక సూర్య):** ఉపాధి కూలీలకు 6 వారాల నుండి రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అందరికీ పే స్లిప్పులు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.

శనివారం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను తెలుసుకొని ఆయన మాట్లాడుతూ గత 6 వారాల నుండి కూలీలు పనిచేసినా వారికి రావలసిన కూలీ డబ్బులను బకాయిలో పెట్టిందని, వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించాలని, అదేవిధంగా పే స్లిప్పులు రాకపోవడంతో కూలీలకు వేతనాలు ఎన్ని పడుతున్నాయో అర్థం కాని పరిస్థితులు ఉన్నాయని, వెంటనే పే స్లిప్పులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎండాకాలం సీజన్ ప్రారంభం కావడం వల్ల ఎండ తీవ్రత పెరిగిందని, వెంటనే పని ప్రదేశాల్లో నీడ కోసం టెంటు, మరియు మంచినీటి వసతిని కల్పించాలని, సమ్మర్ అలవెన్స్ లేకుండా గత ప్రభుత్వం తొలగించిందని, వెంటనే సమ్మర్ అలవెన్స్ ను ప్రకటించి కూలీలకు అందించాలని డిమాండ్ చేసారు. వెంకటాపురం మధిర గ్రామంగా వేములకొండలో ఉన్న మత్స్యగిరి కాలనీ నుండి పనులకు



రావడానికి సుమారు మూడు కిలోమీటర్లు కూలీలు నడవాల్సి వస్తున్నందున అదనంగా రవాణా చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ ఉపాధి కూలీల కమిటీని 15 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జక్కల నరసింహ, కార్యదర్శిగా జాల వరమ్మ, ఉపాధ్యక్షులుగా చిలుముల సూర్యకళ, కొత్త కవిత,ఎలగందుల భాగ్య, సహాయ కార్యదర్శులుగా మొగిలిచర్ల లావణ్య, జక్కల రాములు, జక్కల మంజుల తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల నాయకులు కర్ణకంటి యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు కంబాలపల్లి సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించింది

**ఆత్మకూర్ (యమ్) మర్చి 22 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 68 కోట్లు, మాత్రమే ప్రకటించారు. వీటితో గీత కార్మి కుల అభివృద్ధి వారి సంక్షేమం ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని



కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు గౌడ్ ప్రశ్నిస్తున్నమన్నారు.

ఈరోజు మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఇట్టి సమావేశానికి విచ్చేసిన జయరాములు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం అని,

గీత కార్మికుల సేఫ్టీ కిట్టుల కోసమే రెండు వందల కోట్లు కావాల్సి ఉంది. బడ్జెట్లో అధిక మొత్తంలో నిధులు కేటాయించ కుండా వృత్తిదారులందరికీ ఎలా ఇస్తారు. ప్రమాదాలను ఎలా నివారిస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికుల యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణాలు ఇవ్వడం కోసం. వృత్తిలో గాయపడిన మృతి చెందిన కుటుంబాలకు రావాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియాలకు ఏడు కోట్ల రూపాయలను విడుదల చేయడం కోసం. ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ ఇవ్వడం కోసం తదితర అవసరాలకు టాడి కార్పొరేషన్ కు కనీసం 2000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

గత బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదు.

ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం గౌడ్,మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ మండల అధ్య క్షుడు రంగా సత్యనారాయణగౌడ్. మండల ఉపాధ్యక్షులు పంజాల నరసయ్యగౌడ్, జిల్లా నాయకులు తాళ్లపల్లి అంజయ్య గౌడ్, గుండెగాని ఐ యిలయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు రామన్నపేటకు సిపిఐ(ఎం)పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

**రామన్నపేట:మార్చి 22(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్రను ప్రారంభించడానికి ఈనెల 23న మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రానున్నారని, ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 23న ప్రారంభమవుతున్న ప్రజా చైతన్య పాదయాత్ర మండలంలోని 24 గ్రామాలలో ఆరు రోజులపాటు గ్రామ గ్రామం తిరుగుతూ 132 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి, ఆ పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటిని అధ్యయనం చేసి ఈనెల 28న తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ జహంగీర్, ఇతర నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు స్వాగతం పలికి పాదయాత్ర బృందం సభ్యులకు తమ సమస్యలను వివరించాలని వారు సూచించారు.







# డాన్ బోస్కో స్కూల్‌లో ప్రపంచ నీటి దినోత్సవం

**రామన్నపేట, మార్చి22, (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని డాన్ బోస్కో హైస్కూల్ లో శనివారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు ఆఫీసర్ కొండూరు సత్తయ్య ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 22 1993 నుండి ఐక్యరాజ్యసమితి ఆదేశానుసారం ప్రపంచ నీటి దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. హిమని నదాల సంరక్షించడానికి నీటిని పొదుపుగా వాడు కోవడం, నీటిని వృధా చేయొద్దని, నీటిని కాలుష్యం చేయకూడదని అన్నారు. ప్రతి సంవత్సరం 2.2 బిలియన్ల మందికి హిమాలయాలు కరిగి నదుల ద్వారా నీరు వస్తుందని అన్నారు.

హిమనీ నదాలు కరిగిపోవడం వల్ల నీటి కొరత వరదలు, కొండ చర్యలు విరిగిపడడం మరియు సముద్రమట్టాలు పెరగడం బిలియన్ల మంది ప్రజలు మరియు పర్యావరణ వ్యవస్థలకు ముప్పు వాటిల్లు తుందని అన్నారు. వాతావరణ మార్పుల కారణంగా హిమనీనదాలు వేగంగా కరుతున్నాయని ప్రపంచ నీటి చక్రాలకు అంతరాయం కలిగిస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో నీటి వనరులను భద్రపరచడానికి ఉద్గా రాలను తగ్గించడం మరియు స్థిరమైన నీటి నిర్వహణ చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పిఎన్ జనార్దన్ రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# రేఖా గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బాషా గౌడ్

**మోత్కూరు, మార్చి 22 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా బోయలపల్లి రేఖాగౌడ్ నియామక పట్ల మోత్కూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు బీసు భాషా గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఈ మేరకు హైదరాబాదులోని గాంధీభవన్ లో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా భాషా గౌడ్ మాట్లాడుతూ రేఖా గౌడ్ ప్రజల మధ్య ఉంటూ ఆమె ఏడాది క్రిందట ఏర్పాటు చేసిన రేఖా ఫౌండేషన్ ద్వారా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ తుంగతుర్తి నియోజకవర్గంలో విస్తృత సేవ చేస్తుందన్నారు. సేవే లక్ష్యంగా పనిచేస్తున్న రేఖాగౌడ్ ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.






# కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి

**వలిగొండ మార్చి 22 (వార్తావేదిక సూర్య):** వలిగొండ పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని 12వ వార్డులో ఉన్న అసంపూర్తి సిసి రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను శనివారం పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు పరిశీలించి కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టితో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణ, నాయకులు బత్తిని సహదేవ్, బత్తిని సత్యనారాయణ, కాసుల వెంకన్న గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావూఫ్, ఐటిపాముల రవీంద్ర, పల్లెర్ల రాజు, మైసొల్ల యాదగిరి, ఎమ్మె మల్లేశం, జూకంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుని కుటుంబానికి వెంకన్న ఆర్థిక చేయూత

**మార్చి 22 ( వార్త వేదిక సూర్య):** కళాకారుల కోసం విజయభారతి పేరుతో కళ సంస్థ ఏర్పాటు చేసిన నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఆ సమితి వ్యవస్థాపకులు (సురభి కళాకారులు) వనారాసు దామోదర్ రావు ఇటీవల అకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కళాకారుని విషయం మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ధ్వారా తెలుసుకున్న సామాజిక సేవకులు స్థానిక వ్యాపార వేత్త పల్లెర్ల వెంకన్న గుప్తా



శనివారం నాడు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో ఆయన కుటుంబ సభ్యులకు రూ..5000 నగదు తోపాటు ఒక క్వింటా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, (ఆలయ కమిటీ చైర్మన్) గుండగోని రామచంద్రు, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, దేవినేని అరవింద రాయుడు, గుండు, శ్రీను నేత, ఉయ్యాల అంజయ్య, పాలోజు శేఖర చారి తదితరులు పాల్గోన్నారు.

# అసెంబ్లీ ముట్టడి వెళ్తున్న బి.ఆర్ . ఎస్.వి.నాయకులను ముందస్తు అరెస్ట్

**మోత్కూరు, మార్చి 22 (వార్త వేదిక సూర్య):** పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ , విధ్యారంగ సమస్యలపై అసెంబ్లీలో ముట్టడి వెళ్తారనే మోత్కూరులో బి.ఆర్.ఎస్.వి .ముందస్తు నాయకులను వారి ఇళ్ల వద్ద మోత్కూరు పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్



స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయినా వారిలో బి.ఆర్.ఎస్.వి. పట్టణ అధ్యక్షుడు జంగ శివ, మండల అధ్యక్షుడు పబ్బు ప్రవీణ్, సోషల్ మీడియా కన్వీనర్ జిట్ట సాయికుమార్, మల్లిఖార్జున్, విద్యాసాగర్ ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 22-03-2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 40,20,232/-**

**శ్రీ స్వామి వారికి 1420 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 71,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,41,950/- |
| కైంకర్యములు | - | 3,901/- |
| సుప్రభాతం. | - | 5,300/- |
| బ్రేక్ దర్శనం. | - | 3,09,600/- |
| వ్రతాలు | - | 1,17,600/- |
| వాహన పూజలు | - | 8,700/- |
| VIP దర్శనం | - | 4,50,000/- |
| ప్రచారశాఖ | - | 11,700/- |
| పాతగుట్ట | - | 78,190/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,83,500/- |
| యాదఋషి నిలయం | - | 70,038/- |
| సువర్ణ పుష్పార్చన | - | 58,000/- |
| శివాలయం | - | 10,300/- |
| శాశ్వత పూజలు. | - | 80,000/- |
| పుష్కరణి | - | 1,150/- |
| ప్రసాదవిక్రయం | - | 11,02,680/- |
| లాకర్స్ | - | 220/- |
| అన్నదానం | - | 6,16,403/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 5,00,000/- |











# దేశంలో రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరగాలి

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, మార్చి 22 (వార్త వేదిక సూర్య):
దేశంలో రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరగాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లిలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకేసారి ఎన్నికలు జరగడంతో డబ్బులు ఖర్చు ఎక్కువ కాదని, పరిపాలనపై నాయకులు దృష్టి పెంచాలని అన్నారు. బిజెపితోనే దేశాబివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్‌గా నోముల గణేష, కో -కన్వీనర్‌గా గంజి బసవలింగం, ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షుడుగా డబ్బికార్ సాహే ష్ కుమార్ , బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొ క్కారెడ్డి , జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు చెరుకు వెంకటేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి గోలను కొండ ప్రభాకర్, ఏలే శ్రీనివాస్, సీనియర్ నాయకులు చింతల రామకృష్ణ, కొంతం శంకర్, పల్లె కాడి బసవయ్య, సీత లక్ష్మణ్ , నాయకులు వెంకటేశం, ఒంటెద్దు సత్యం,గోదాసు లింగస్వామి , ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా రంగాపురం శ్రవణ్ , బీజేవైఎం పట్టణ అధ్యక్షుడుగా బడుగు శ్రీకాంత్, భూత్ అధ్యక్షుడు కటకం జ్ఞానేశ్వర్, సిద్దు, పాండు, మహేష్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# ఏఐవైఎఫ్ మండల మహాసభను జయప్రదం చేయాలి

వలిగొండ మార్చి 22 (వార్తా వేదిక సూర్య):
ఏప్రిల్ 1న జరిగే వలిగొండ మండల మహాసభను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో మండల మహాసభ కరపత్రం ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు




ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరించాలని ఆయ కోరారు. మండల కేంద్రం నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యతను పాటించకుండా నిర్మాణ పనులు చేపడుతుండడంతో కొన్నిచోట్ల రోడ్డు బీటలు పారుతున్నాయని ఆయన వాపోయారు. రోడ్డు నిర్మాణంలో ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ నాయకులు మారోజు నరసిమాచారి, మెట్టు లక్ష్మీనారాయణ,రాపోలు పవన్, మామిడికాయల నరేష్, గుంటోజు నరసింహ చారి, మునుగోటి చంద్రం, నరేష్, రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయండి : జోగు అంజన్న

వలిగొండ, మార్చి 22 (వార్త వేదిక సూర్య):
నేడు తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో మౌలాలిలోని రాష్ట్ర కార్యాలయం నుండి నిర్వహించే ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపుకు కమిటీ వేయాలని, ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి అనేక రూపాలలో ఉద్యమకారుల ఆకాంక్షలైన వివిధ అంశాలపై విన్నవించడం జరిగిందని



ఆయన అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ముఖ్యమంత్రి కి ఉత్తరాలు రాయడం జరిగిందని, అసెంబ్లీ సమావేశాలలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క మరియు కునంనేని సాంబశివరావు ఉద్యమకారుల ప్రస్తావన తీసుకరావడంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిరంతరం శ్రమిస్తుందని, ఉద్యమకారుల హక్కులను సాధించే వరకు తన అలుపెరుగని పోరాటం సాగిస్తుందని ఆయన అన్నారు.

# కాటేపల్లి బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ

మోటకొండూరు(వార్త వేధిక సూర్య):
కాటేపల్లి బ్రిడ్జి వద్ద ఆగిపోయిన రోడ్డు బి టి నిర్మాణం వెంటనే పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం మోటకొండూరు మండలంలోని కాటేపల్లి బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని సిపిఐ మోటకొండూరు మండల సమితి ఆధ్వర్యంలో రోడ్డు పై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయగిరి- మోత్కూరు ప్రదాన రోడ్డు గత ఐదు సంవత్సరాలుగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

రాయగిరి నుండి కాటేపల్లి వరకు ఫార్మేషన్ తో పాటు బీటీ పోసి అక్కడి నుండి ముత్తిరెడ్డిగూడెం వరకు కలపకుండా రోడ్డును ఆపి గత రెండు సంవత్సరాలుగా ఈ రోడ్డుపై వెళ్తున్న ప్రజలు




ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నా రని, కంకర రోడ్డు ఉండడం ద్వారా ఇసుక డస్ట్‌తో బస్సు వాహనము అతివేగంగా వెళ్ళినప్పుడు వెనుక వచ్చే ట్రక్కుల గాని మోటార్ బైక్ లు గాని గాలి స్పీడ్‌గా వెళ్ళినప్పుడు బాగా దుమ్ము విపరీతంగా లేచి ప్రయాణికులకు ఎక్కడ వైపు వెళ్లాలని తెలియక రోడ్డుపై నుండి కింద పడిపోతున్నారని , ఇప్పటి వరకు ఆరుగురు వ్యక్తులు చనిపోవడం జరిగినదని, పెద్ద పెద్ద లారీలు ట్రక్కులు కూడా సైడ్‌లకు వెళ్ళినప్పుడు కనపడక ట్రక్కులు కూడా బోల్తా పడుతున్నాయని అన్నారు.

ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులను పూర్తిస్థాయి బీటీ రోడ్డును నిర్మించాలని లేని పక్షంలో భారతకమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గాధగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు,పశువుల నరసింహ, మంచాల రాధమ్మ, బోలగాని అశోకు ,పైల రామిరెడ్డి, నల్ల రాములు ,సుదర్శన్ ,మంచాల పద్మ ,మచ్చ సూర్యనారాయణ,బొంగు బిక్షం,శనిగరం భాగ్యమ్మ ,పిట్టల కరుణాకర్, బీరకాయల మధు, వాకిటి రవీందర్ రెడ్డి, నరసింహ, పల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే: సిపిఐ

## ఎండిపోయిన వరి పంటలకు నష్టపరిహారం 30 వేలు ఇవ్వాలని డిమాండ్

మోటకొండూర్, వార్తా వేదిక సూర్య :
ఎండిపోయిన పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం మోటకొండూరు మండలంలోని కాటేపల్లిలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మోటకొండూరు మండల సమితి సమావేశం కామ్రేడ్ మచ్చ సూర్య నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలులో సిపిఐ పార్టీ పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తూనే పేద ప్రజల హక్కుల కొరకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులు ఎక్కువగా వరి పంటలు వేయడం ద్వారా నాన్యమైన కరెంటు లేక రైతాంగానికి నీరు అందక బోర్లలో నీరు లేక ఎండిపోతున్నాయని ఎండిపోయిన వరి పంటలను మండల స్థాయి అధికారుల ద్వారా పరిశీలన చేసి నష్టపరిహారం 30000 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .సిపిఐ గ్రామ శాఖలలోపార్టీ నిర్మాణము ప్రజా సంఘాల నిర్మాణము ప్రజా సమస్యలపై ప్రజల హక్కుల కొరకుప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా చట్టాలను అమలు పరచడంలో సిపిఐ పార్టీ ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యం సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు ,మండల కార్యవర్గ సభ్యులు పసుపుల నర్సింహా, మంచాల రాధమ్మ ,పైల్ల రాం రెడ్డి, శనిగల భాగ్యమ్మ ,బొంగు బిక్షం, నల్ల రాములు, యువజన సంగం నాయకులు బోలగాని అశోక్, బీరకాయల మధు ,మచ్చ సూర్యనారాయణ ,బుడిగం సుదర్శన్, మంచాల పద్మ తదితరులు పాల్గొన్నారు







# కిసాన్ నగర్, అర్బన్ కాలనీ రైల్వే అండర్ పాస్ వద్ద స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసి, ప్రమాదాలు నివారించాలి

## అర్బన్ కాలనీ రైల్వే విశ్రాంత భవనం వద్ద పెద్ద గుంతను పూడ్చాలి:సీపీఐ డిమాండ్


యాదాద్రి భువనగిరి టౌన్,మార్చి 22, (వార్త వేదిక సూర్య):
ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భువనగిరి పురపాలక సంఘం కమిషనర్ జి రామలింగం గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది.

భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ రైల్వే అండర్ పాస్ నుండి అర్బన్ కాలనీ మరియు హుస్సేనాబాద్ బస్వాపురం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి ఉన్నది. రైల్వే అండర్ పాస్ దగ్గర నాలుగు దిక్కులు వెళ్లే రహదారి కలదు. స్పీడు బ్రేకర్లు లేకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుచున్నవి, ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగినవి. ఇదే దారిలో సివిల్ సప్లై మరియు వ్యవసాయ మార్కెట్ యార్డు ఉన్నందున పెద్ద వాహనాలు కూడా వెలుచున్నవి అతివేగం కారణంగా చాలా ప్రమాదాలు జరిగాయి.

వెంటనే రైల్వే అండర్పాస్ ప్రాంతంలో స్పీడు బ్రేకర్లు వేసి ప్రమాదాలు నివారించాలి. అలాగే అర్బన్ కాలనీ రైల్వే విశ్రాంత భవనం వద్ద ఉన్న రోడ్డు పైన పెద్ద గుంత ఏర్పడింది. రాకపోకలకు వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది వెంటనే ఆ గుంతను



పూడ్చి ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేయవలసిందిగా పురపాలక సంఘం కమిషనర్ నో కోరారు. వారు వెంటనే సానుకూలంగా స్పందించి ఇట్టి సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మెమోరాండం సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ



సభ్యులు ఏశాల అశోక్, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్థాపుల అభిలాష్,సిపిఐ నాయకులు దాసరి లక్ష్మయ్య,చింతల పెంటయ్య,గుండెబోయిన స్వామి,బద్దం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అభివృద్ధి కుంటుపడుతుంది

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్

తుర్కపల్లి, మార్చ్ 22 (వార్తావేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు, ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ మండలంలో స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల లో అభివృద్ధి పనులు కుంటూ పడ్డాయని, ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 15 నెలలు కావస్తున్నా, ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలలో దాదాపు 418 రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి 15 నెలల కాలం అయ్యింది, వారి హామీలలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ, మిగతా గ్యారంటీల్లో పూర్తిగా అమలు చేయలేని పరిస్థితి ఉన్నది, గ్రామాలలో పెన్షన్స్ మంజూరు గాక దాదాపు రెండు సంవత్సరాల కాలమైంది,అర్హత కలిగిన పేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని, అలాగే పెన్షన్స్ ను డబుల్ చేస్తామన్న హామీని ఇచ్చి ఇంతవరకు చేయలేదు,వెంటనే




అర్హత కలిగిన పేద ప్రజలకు నూతన పెన్షన్లు మజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మండలంలో ఇండ్లు లేనిపేద ప్రజలు గత 10 సంవత్సరాలు గా ఆశగా ఎదురు చూసిన ప్రజలకు కాంగ్రెస్ అధికారంలో కి వచ్చి 15 నెలలు అయినా ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు అని, వెంటనే పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,రేషన్ కార్డులు లేని పేద ప్రజలు నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కాక గత 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తూ,అర్హాకలితో అలమటిస్తున్నారని ప్రభుత్వం వెంటనే పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న తలపెట్టిన ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య గడ్డమీది నరసింహ తలారి మాతయ్య తూటి వెంకటేశం ఆవుల కలమ్మ గుండెబోయిన వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి కాలనీ ఆర్యన్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే




గండిపేట్,మార్చి 22, (వార్త వేదిక సూర్య):
విద్యార్థి దశ నుంచే విద్య ఔన్నత్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రగతి కాలనీ ఆర్యన్ స్కూల్ చైర్మెన్ మహేందర్ రెడ్డి,ప్రిన్సిపల్ సచిన్ జైస్వాల్‌లు అన్నారు. శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రగతి కాలనీ ఆర్యన్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్లో కంగ్రాట్స్ బుడ్డి హలో ప్రైమరీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కష్టపడి చదువుకున్న వారు ఉన్నత శిఖరాలను



అధిరోహించడం తథ్యమని అన్నారు. చదువుకుంటే సమాజంలో గౌరవం,హోదా లభిస్తుందని వివరించారు. అలాంటి విషయాలను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నర్సరీ,ఎల్కేజీ,యూకేజీ చిన్నారులు నృత్యాలు చేస్తూ అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సీనియర్ అడ్వాకేట్ హైకోర్టు రాధిక ఠాగూర్, డైరెక్టర్ రమాదేవి మహేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సచిన్ జైస్వాల్, టీచర్స్ ప్రియాంక కులకర్ణి, వాణి, రేఖ, ముక్త, దీపిక, శ్యామల, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# ఓ యువత మేలుకో... ఐపీఎల్ బెట్టింగ్ మానుకో

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విప్పలపల్లి జితేందర్ యాదవ్



**దేవరకొండ మార్చి 22, (వార్త వేదిక సూర్య):** భారతదేశంలో అత్యధికంగా ఇష్టపడే క్రీడలు ఏమైనా ఉందా అంటే అది క్రికెట్ అని ఇండియాలో పుట్టిన చిన్న పిల్లోడిని అడిగిన చెప్తారు. అలాంటి క్రికెట్లో భాగంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఈరోజుతో ప్రారంభం కానుంది గత సంవత్సరాలలో కొండమల్లేపల్లి మండలం చుట్టుపక్క ప్రాంత ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ యొక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ నీ లైవ్ ద్వారా టీవీ ద్వారా చూస్తూ చాలామంది ఆనందపడుతున్నారు. కానీ అదేవిధంగా చాలామంది యొక్క ఐపిఎల్ బెట్టింగ్ బారినబడి ఎంతోమంది తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ క్రికెట్ బెట్టింగ్ కోసం చాలామంది దగ్గర అప్పులు చేసి ఈ యొక్క క్రికెట్ బెట్టింగ్ లో పెట్టి పోగొట్టుకోవడమే కాకుండా ఆత్మహత్యదాగా వెళ్తున్నారని ఆయన బాధపడ్డారు. ఈ సందర్భంగా పెద్దలకి యువకులకు తెలియజేయునది ఏమనంటే యొక్క ఐపీఎల్ బెట్టింగ్ బారిన పడి జీవితాలు ఆగం చేసుకోవద్దని మనకోసం బ్రతుకుతున్న తల్లిదండ్రులకి మనం ఎలాంటి ఇబ్బంది పెట్టకూడదని ప్రతి ఒక్కరు క్రికెట్ చూస్తూ ఎంజాయ్ చేయండి కానీ బెట్టింగ్ దగ్గరికి మాత్రం వెళ్లొద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

# సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పరిశీలించిన ఆర్డీవో శ్రీదేవి

**నాంపల్లి మార్చి 22(వార్త వేదిక సూర్య):** మండలం లోని మహ్మదపురం గ్రామం లో 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రభుత్వం మంజూరు చేసింది. సబ్ స్టేషన్ నిర్మాణానికి అనువైన భూమిని చండూర్ అర్ డి వో



శ్రీదేవీ శనివారం సర్వే నెంబర్ 6లో భూమిని పరిశీలించారు. ఈ సంధర్బంగా అమే మాట్లాడుతు రైతులకు నాణమైన విద్యుత్ ను రైతులకు అందించడానికి ప్రభుత్వం సబ్ స్టేషన్ నిర్మాణానికి కృషి చేసింది అన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కుల ఆందజేసిన తహసీల్దార్ దేవాసింగ్

**నాంపల్లి, మార్చి 22 (వార్త వేదిక సూర్యా):** ప్రభుత్వ నుండి మంజూరు అయిన 86 కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధి దారులకు తహసీల్దార్ దేవసిగ్ శనివారం అందచేశారు. ఈ సంధర్బంగా అయన మాట్లాడుతు ఆడ



బిడ్డల పెళ్ళి కొరకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా పెదింటి బిడ్డలకు అండగా వుంటుందన్నారు. ప్రభుత్వం అందించే ఈ సహాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, ఎరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, నేతల్ల కొండల్, అంగి రేకుల పాండు, ఏరెడ్ల నారాయణ రెడ్డి, బిరుదోజు యాదమ్మ లబ్దిదారులు పాల్గోన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టూ టౌన్ ఎస్సై ఎర్ర సైదులుకి సన్మానం

**నల్లగొండ టౌన్, మార్చి 22 (వార్తా వేదిక సూర్య):** బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో టూ టౌన్ ఎస్సై ఎర్ర సైదులు ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్న కుమార్ ,బీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరేళ్ల విజయ్ కుమార్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్, జిల్లా కార్యదర్శి వీరమల్లు నాగరాజు గౌడ్, జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్, సింగారం మల్లయ్య ముదిరాజ్, చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









# గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం అందరూ కృషి చేయాలి

- 2కె రన్‌ను ప్రారంభించిన నల్గొండ అడిషనల్ ఎస్ పి (స్పెషల్ బ్రాంచ్ ) రమేష్
- అడిషనల్ ఎస్ పి (స్పెషల్ బ్రాంచ్ ) రమేష్




**నల్లగొండ టౌన్, మార్చి 22 (వార్తా వేదిక సూర్య):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ)భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సే నో టూ డ్రగ్స్ అనే నినాదంతో 2కె రన్ ఎన్ జి కళాశాల నుండి బస్ స్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది ఈ 2కె రన్ ను నల్గొండ అడిషనల్ ఎస్ పి (స్పెషల్ బ్రాంచ్ ) రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్ పి రమేష్ మాట్లాడుతూ.. దేశంలో అధిక శాతం ఉన్నా యువత డ్రగ్స్, గంజాయి బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు . డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగ మార్చడానికి జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, స్పెషల్ కిట్ల ద్వారా గంజాయి తాగే వారిని గుర్తించి మొదటి సారి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. గంజాయి, డ్రగ్స్ అమ్మేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గంజాయి, డ్రగ్స్ బానిసలుగా మారి క్రిమినల్స్ గా మారుతున్నారు కావున ఈ మహమ్మారి ని అరికట్టి యువత మంచి వైపు ప్రయాణించే విదంగా చేయడం మనందరి బాధ్యత.డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ చేస్తున్న కృషి లో మేము సైతం అంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ సంఘాలను అభినందించారు. అదేవిదంగా డి వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ.. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాని గడ గడలండించి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయ సాధన కోసం ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ సమాజ మార్పు కోసం కృషి చేస్తుందన్నారు. మహనీయులు కలలు కన్నా సమాజం కోసం యువత, విద్యార్థులు పని చేయాలి. గంజాయి, డ్రగ్స్ యువతను చైతన్య రహితలు గా చేస్తూ అనేక మంది ప్రాణాలు తీస్తుంది. ఆ మత్తులో అనేక నేరాలు చేస్తూ సంఘ విద్రోహ శక్తులుగా మారె ప్రమాదం ఉందన్నారు. ఈ




కార్యక్రమం లో ఐలు జిల్లా అధ్యక్షులు ఆనంతుల శంకరయ్య ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ నాయకులు గుండాల నరేష్, కట్ట లింగస్వామి, నల్పరాజు సైదులు , కోట్ల అశోక్ రెడ్డి, పాలది కార్తీక్, మరుపాక కిరణ్, కావ్య, స్పందన,పోకల శశి,సైఫ్, సాయి, నవదీప్,బీమగాని గణేష్, షరీఫ్,బాలరాజు, మహేష్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

### ఈనెల 24 న తహసీల్దార్ కార్యాలయం ముందు నిరాహార దిక్ష ను జయప్రదం చేయండి.

### పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.

**నల్లగొండ టౌన్, మార్చి 22 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, ఈనెల 24 న నల్గొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్ష, 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలునిచ్చారు. సిపిఎం నల్గొండ మండల కమిటీ సమావేశం బొల్లు రవీందర్ అధ్యక్షతన నల్గొండ లోని ఎర్రయ్య హాలు లో నిర్వహించారు. ఈ సందర్బంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ..గ్రామాలలో ప్రజల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రభుత్వం, అధికారుల వైపు నుంచి ఎలాంటి పారిష్కారం లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలకు బడ్జెట్ లో కేటాయిపులు లేవని విమర్శించారు. రైతంగానికి సన్నాలకు బోనస్ ఇంతవరకు వేయలేదని రైతులు ఎంతో ఆవేదనతో ఉన్నారని అన్నారు. రైతు ఋణం మాఫీ కాలేదని, రైతు భరోసా కూడా




రాలేదని అన్నారు. రైతంగము తీవ్ర నిరాశ నిస్పృహలతో వున్నారని తెలిపారు. నిరుపేదలకు ఇస్తామన్నా ఉపాధి హామీ ఆత్మీయ భరోసా అర్హులైన అందరికి అందించాలని డిమాండ్ చేశారు. 20 రోజుల పని నిబంధన తొలగించి భూమిలేని పేదలకు తక్షణమే వర్తింప చేయాలన్నారు. రేషన్ కార్డులు అర్హులైన వారందరికి గ్రామ సభాల ద్వారా ఎంపిక చేసి ఇవ్వాలన్నారు. భర్త చనిపోయిన స్త్రీలకు 10సంవత్సరాలనుండి వితంతు పెన్షన్ రావడం లేదని తెలిపారు. ఎస్ ఎల్ బి సి ధ్వరా ప్రతి ఎకరానికి నిరందించాలని పిల్ల కాలువలు త్రోవ్వి రైతులను ఆదుకోవాలన్నారు. గుడిసెలో నివాసం



ఉంటున్న కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత కింద ఇందిరమ్మ ఇండ్లు బేషరుతుగా ఇవ్వలన్నారు.

ఈ సమస్యలు పరిష్కారానికి ఈ నెల 24న రిలే దీక్షలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండా అనురాధ, నల్గొండ మండల కార్యదర్శి నాలుపరాజు సైదులు,మండల కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, కొండా వెంకన్న, జిల్లా అంజయ్య,గోలి నర్సింహా, ఏపూరి జానయ్య, కట్ట అంజయ్య, సైదులు ,కండె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన చక్రవర్తిని ఆదర్శంగా తీసుకుని కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి

### - గణపురం వెంకటేశ్వర్లు

**దేవరకొండ మార్చి 22(వార్త వేదిక సూర్య):** శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ కొండమల్లేపల్లి కార్యాలయంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఎంపిటిసి ఘనపురం వెంకటేశ్వర్లు ,దేవరకొండ కుమ్మర శాలివాహన సంఘం డివిజన్ అధ్యక్షులు తోటపల్లి కిరణ్ మాట్లాడుతూ అఖండ భారతావని పరిపాలించిన మహారాజు శాలివాహన చక్రవర్తి తమ పరిపాలనను సుభిక్షంగా నీతిమంతంగా పరిపాలించారన్నారు. శాలివాహన రాజు కాలంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేవారని అటువంటిరాజు వంశీయులం కుమ్మర శాలివాహనుల కావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. నాడు అఖండ భారతావని పరిపాలించిన మన వంశీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కుమ్మరులు ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోవడం బాధాకరమన్నారు. కుమ్మరులు రాజకీయంగా ఎదిగి ఆదర్శంగా నిలవాలని వారన్నారు. ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని కుమ్మర శాలివాహన కులస్తులందరూ ఏకమై వచ్చే ఎన్నికలలో విజయం సాధించాలని సూచించారు. శాలివాహన చక్రవర్తి పరిపాలన కాలాన్ని శాలివాహన శకంగా గుర్తించారని అన్నారు




మూడు సముద్రాల మధ్యలో ఉన్న రాష్ట్రాలన్నింటిని స్వాధీనం చేసుకున్న ఘనుడని అఖండ భారతావని ఏకచత్రాధిపత్యంగా పరిపాలించిన ధీరశాలి అని వర్ణించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏరుకొండ రాము, గణపురం యాదయ్య, బత్తుల జంగయ్య ,మలికంటి కిరణ్ కుమార్, బొడ్డుపల్లి బాలకృష్ణ, మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పొలంలో పల్టికొట్టిన గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్

## నెల రోజులు అయినా పట్టించుకోని అధికారులు

**దేవరకొండ మార్చి 22 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా చందంపేట మండలం వేసవికాలం వచ్చినపలు గ్రామాలలో నీటి ట్యాంకర్లు పల్టీ కొట్టిన చదలు పట్టిపోయి పరిస్థితి నేల కొంది. సర్పంచుల పదవులు ముగిసిన తర్వాత గ్రామాలలో పనులు జరగడం లేదని గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు స్పెషల్ అధికారులు నియమించినప్పటికీ ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి కూడా ఎడాది కాలం గడిచిన సర్పంచ్ల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదని వివిధ గ్రామాల ప్రజలు సమస్యల నిలయంగా .మారాయని వివిధ గ్రామాల ప్రజలు పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ ఉన్నాయని పలు గ్రామాలలో విద్యుత్. నీటి సమస్య ముంచుకొస్తున్నాయి. గ్రామపంచాయతీ టక్టర్ పల్టీకొట్టి నెల దాటుతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారు. గ్రామపంచాయతీ తెల్దేవరపల్లి స్పెషల్ అధికారులు. కార్యదర్శి ట్యాంకర్ ను మరిచారని ప్రజలు ట్యాంకర్ లేకపోవడం బాధాకరమన్నారు.

కొత్త తెలేదేవరపల్లి ఇంత పెద్ద గ్రామపంచాయతీలో పండ వచ్చిన హెూలీ పండగ జరిగిన వాటర్ ట్యాంకర్ ఎక్కడ ఉందో ఎవరికి తెలియని పరిస్థితి ఇల ఉంది అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే జిల్లా అధికారులుఅధికారులు స్పందించి నిర్లక్ష్యం వయిస్తున్నటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు

**దేవరకొండ మార్చి 22(వార్తా వేదిక సూర్య):** నేడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకపోయిన ప్రభుత్వానికి, పోలీసులకు తప్పుడు నివేదికలు ఇస్తు ఏఐఎస్ఎఫ్ నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ అరెస్టు చేయిస్తున్న ఇంటెలిజెన్స్ అధికారులపై చర్యలు తీసుకోవాలి. నల్లగొండ జిల్లాలో వివిధ మండలాల్లో తెల్లవారు జామున పార్టీ ఆఫీసులోకి, ఇళ్లలోకి చొరబడి ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమ అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది.







వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## గ్రంధాలయంకు నగదు వితరణ

చిట్యాల, మార్చి 22, (వార్త వేదిక సూర్య): గ్రామ ఉద్యోగ సంఘం గౌరవ అధ్యక్షులు గ్రామానికి చెందిన గందురి వెంకటేశం గ్రూప్ లో పెట్టిన మెసేజ్ కు స్పందించి గ్రంధాలయంకు రూ. 10000/- నగదును విరాళం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మన గ్రామం లోని యువతీ యువకులు గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని, మరిన్ని ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. గ్రంధాలయం పట్ల, గ్రామం మీద వారి ఉన్న సహృ దయతకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నాము.



## ఎస్సీ వర్గీకరణ చేపట్టినందుకు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

చౌటుప్పల్, మార్చి 22, (వార్త వేదిక సూర్య): 30 ఏళ్ల కల ఎస్సీ వర్గీకరణ చేపట్టినందుకు అత్యంత వెనుకబడిన మా 15 కులాలను గ్రూప్ ఎ లో చేర్చినందుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ బేడ బుడగ జంగాల హక్కుల దండు చౌటుప్పల మండల ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి హనుమంతు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులకు దామోదర్ రాజా నరసయ్య , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు అదేవిధంగా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా



అధ్యక్షులు రేవల్ల చంద్రయ్య మండల కమిటీ అధ్యక్షులు తూర్పాటి శంకర్ ప్రధాన కార్యదర్శి పస్తం యాదయ్య, టి దశరథ, ఎస్ సుదర్శన్ని, గంగ రాములు, కే భుజంగము, పి మహంకాళి ఆర్ లింగస్వామి, పి యాదయ్య, టి జంగయ్య, టి యాదయ్య, పి వెంకటేష్, ఈ నరసింహ, శ్రీను పాల్గొన్నారు

## ముత్యాలమ్మ దేవాలయానికి మైక్ సెట్ బహుకరణ

చౌటుప్పల్, మార్చి 22, (వార్త వేదిక సూర్య):
శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయానికి చిలువేరు మంగయ్య సుశీలమ్మ(మణికంఠ మిల్క్ సెంటర్) యజమాని దేవాలయానికి మైక్ సెట్ ని బహుకరించారు మైక్



సెట్‌ను దేవాలయ అధ్యక్షులు సందగళ్ళ సతీష్ గౌడ్‌కు శనివారం దేవాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు మైక్ సెట్ బహుకరించిన మంగయ్య దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారికి అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలన్నారు ప్రతి ఒక్కరు దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

**నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చికిలం మెట్ల అశోక్**

చిట్యాల, మార్చి 22, (వార్త వేదిక సూర్య): షెడ్యూల్డ్ కులాలకు వర్తించే అన్ని సౌకర్యాలను నాయీ బ్రాహ్మణులకు వర్తింపజెసి అన్ని విధాలుగా నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చికిలం మెట్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల పట్టణ , మండల అధ్యక్షులు అంశాల శ్రవణ్ కుమార్ అమ రోజు వెంకటేశం గారి ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సమావేశం జరిగిన అనంతరం తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తరతరాల నుండి కుల వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల పొట్టలు కొట్టే విధంగా కార్పొరేట్ క్షవర శాలులకు రాష్ట్రం అనుమతి ఇవ్వద్దని మా వృత్తి రక్షణకు పేటెంట్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.అర్హులైన నాయి బ్రాహ్మణులకు 50 ఏండ్లకే ఆసరా పింఛన్లు ఇవ్వాలని, అర్హులైన నాయి బ్రాహ్మణులందరికీ ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.




ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి అమ రోజు శ్రీరాములు, అమ రోజు వెంకన్న, వావిళ్ళ కృష్ణయ్య, జంపాల వెంకన్న, చికిలం మెట్ల సత్తయ్య, చికిలం మెట్ల పాపయ్య చెన్నారపు నరసింహ, అమ రోజు కృష్ణ , మునుగోటి మహేష్ , అమరోజు మధుసూదన్, చికిలం మెట్ల సైదులు, వేముల మచ్చగిరి, అక్కినపల్లి సురేష్ అనీలు గిరి వెంకటయ్య శేఖర్ మహా లింగం మల్లేష్ అమరోజు సురేష్, చికిలం మెట్ల యాదయ్య , గడ్డం రాములు, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వాజ్పేయి చేసిన సంస్కరణలు ఎంతో గొప్పవి

**బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి**

చౌటుప్పల్,మార్చి 22, (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో శనివారం హొటల్ హైవే 9 లో భారత మాజీ



భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్పేయి వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు మున్సిపల్ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అటల్ జి మౌలిక వసతుల కల్పనలో తనదైన ముద్ర వేశారని భారత్ ను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఆయన కృషి విశేషణీయమైనదని అన్నారు. అదేవిధంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ వల్ల భారత్ పలు విధాల అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ మన భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ జి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించారు అని కొనియాడారు.



అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ దేశ ప్రజలకు ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించారని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి, కాసుల వెంకటేశం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్ ,బత్తుల జంగయ్య గౌడ్, చిలుకని మల్లేశం యాదవ్, పాలకూరల జంగయ్య గౌడ్, షాగా చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య యాదవ్, ముత్యాల భూపాల్ రెడ్డి, వనం ధనంజయ, పిల్ల బుచ్చయ్య,గోశిక పురుషోత్తం, కడవేరు పాండు,తడక సురేఖ,



ఉడుగు విజయలక్ష్మి, చేకూరి వెంకటేశం, అమృతం దశరథ , గోశిక బిక్షపతి, పర్ని శ్రీనివాస్ రెడ్డి, వరగంటి భాను ప్రకాష్, బొల్లమోని మమత, పెద్ద గొని జంగయ్య , బండారు మహేందర్ రెడ్డి, ఊదరి రంగయ్య,శ్రీశైలం బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణు, ఇటికాల దామోదర్ రెడ్డి, పాల్గొన్నారు.

# శాలివాహన చక్రవర్తి - బీసీ వర్గాలకు రాజ్యాధికార ప్రేరణ

**శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా బీసీ సమాజానికి మరియు కుమ్మరి సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు**

**బొడ్డుపల్లి చంద్రశేఖర్ బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు**

హైదరాబాద్,మార్చి 22, (వార్త వేదిక సూర్య): బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు %ఱ% రాష్ట్ర కార్యదర్శి శ్రీ బొడ్డుపల్లి చంద్రశేఖర్ గారు, సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని, శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా బీసీ సమాజానికి మరియు కుమ్మరి సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన శాలివాహన చక్రవర్తి గొప్పతనాన్ని స్మరించుకుంటూ, బీసీ వర్గాలు & కుమ్మరి సమాజం భవిష్యత్తు కోసం ఐక్యంగా, శక్తివంతంగా ముందుకు రావాల్సిన అవసరాన్ని ప్రతిపాదించారు. శాలివాహన చక్రవర్తి - బీసీ వర్గాలకు రాజ్యాధికార ప్రేరణ అని అన్నారు. శాలివాహన చక్రవర్తి సామాన్య ప్రజల కోసమే పాలన చేశాడు. వర్ణ వివక్షను తిప్పికొట్టి, వాణిజ్య వృత్తులకు, కార్మిక వర్గాలకు గౌరవాన్ని తీసుకొచ్చాడు. ఆయన పాలనలో బీసీ వర్గాలు, కుమ్మరి



వృత్తిదారులు బలంగా ఎదిగారు.అలాగే, నేడు మన సమాజం కూడా ఆ మహా వీరుడి స్ఫూర్తిని తీసుకొని - పాలనా స్థాయిలో స్థిరంగా ఎదగాలి! రాజ్యాధికారాన్ని సాధించాలి అన్నారు.

బీసీ వర్గాలు. కుమ్మరి సమాజం ఎన్నో ఏళ్లుగా తగిన ప్రాతినిధ్యం లేకుండా వెనుకబడి ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో పాలనా హక్కులు మనవే కావాలి! రాజకీయ శక్తిగా ఎదిగి, శాసనసభల్లో, పాలనా వ్యవస్థలో మన స్థానం స్థిరపర్చుకోవాలి అని సూచించారు. బీసీ కుమ్మరి సమాజం ఇక రాజకీయ శక్తిగా ఎదగాలి. మనం శతాబ్దాలుగా శ్రమిస్తున్నాం. ఈ దేశ నిర్మాణానికి, అభివృద్ధికి మేము అండగా ఉన్నాం. అయితే, మనకు సరైన గౌరవం, హక్కులు రావడం లేదు. ఇది మారాల్సిందే!" అని బొడ్డుపల్లి చంద్రశేఖర్ గారు స్పష్టం చేశారు.

రాజ్యాధికారమే బీసీ సమాజానికి, కుమ్మరి వర్గానికి సమర్థత కలిగించే మార్గం!

ఒక్కరికొకరు తోడుగా నిలిచి, రాజకీయంగా శక్తివంతంగా మారుదాం అని పిలుపునిచ్చారు. రాజకీయ చైతన్యంతో, సమూహ బలంతో ముందుకు సాగుదాం అని అన్నారు.

ఈ మహోన్నతమైన దినాన్ని పురస్కరించుకొని, బీసీ వర్గాలు, కుమ్మరి సమాజం ఇకపై రాజ్యాధికారాన్ని సాధించే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.మన సామాజిక గౌరవం - మన చేతుల్లోనే ఉంది! శాలివాహన చక్రవర్తి చూపిన మార్గంలో నడిచి, బీసీ వర్గాలు, కుమ్మరి సమాజం కలిసికట్టుగా శాసనసభల్లో బలంగా నిలవాలి! రాజ్యాధికారమే మన అస్త్రం, మన భవిష్యత్తు!" అని ఆయన ఉత్సాహభరితంగా అన్నారు.

# గుండ్రాంపల్లిలోని విఎస్ఆర్ కోల్డ్ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ నిర్ధారణ

చిట్యాల,మార్చి 22, (వార్త వేదిక సూర్య):

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని ఏపూర్ రోడ్డులో గల వి.ఎస్.ఆర్ కోల్డ్ ఫామ్ లో బర్డ్ ఫ్లూ పరీక్షలు చేయగా బట్లు ఉన్నట్టుగా సీసీ ప్యాట్ ద్వారా నిర్ధారణ అయింది. తెలంగాణ రాష్ట్రంలో మొదటగా చౌటుప్పల్ మండలం నేలపట్లలో బర్డ్ ఫ్లూ ను గుర్తించడం జరిగింది.మళ్లీ నెల రోజుల తర్వాత గుండ్రాంపల్లి వెలుగులోకి వచ్చింది ఈ కోల్డ్ ఫామ్ లో సుమారు 2 లక్షల కోళ్ల సామర్థ్యం గలది గత రోజున 30000 కోళ్లు బాడ్ ఫ్లూ ద్వారా మరణించినట్టుగా నల్లగొండ జిల్లా వెటర్ని జెడి నరేందర్ నిర్ధారణ చేయడం జరిగింది.

కోళ్ల ఫారం చుట్టూ ఒక కిలోమీటర్ పరిధిలో రెడ్ జోన్‌గా ప్రకటించడం జరిగింది. కిలోమీటర్ పరిధిలో ఎలాంటి హొటల్‌లు. చికెను అమ్మడం నిషేధముగా ప్రకటించారు. చుట్టూ ఉన్న కోళ్ల ఫామ్ లో ఉన్న కోళ్లను చంపి ఒక గోతి తీసి పూడ్చడం జరిగింది గోతిపైన చుట్టూ సున్నం వేసి కోళ్ల ఫామ్ సానిటేటర్ తో శుభ్రం చేయడం జరిగింది. జిల్లా బెటర్ని జెడి నరేందర్ చుట్టూ 10 కిలోమీటర్ల పరిధి అన్ని రకాల కోళ్ల కు పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. కోడి మాంసం



తినడం ఎలాంటి హాని లేదని వివరించారు ఎలాంటి అనుమానాలు వచ్చిన వెంటనే స్థానిక విటర్ని డాక్టర్ను సంప్రదించి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. వి ఎస్ఆర్ కోళ్ల ఫామ్ లేయర్ ఫామ్ అని ఈ కోడికి మాంసాన్ని కాకుండా గుడ్లకు వినియోగిస్తారని జెడి గారు తెలపడం జరిగింది.



# వయోవృద్ధులు, దివ్యాంగుల దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ,మార్చి 22, (వార్త వేదిక సూర్య):

శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వయో వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె (74) మంది దివ్యాంగుల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు.

ఈ దరఖాస్తులలో గతంలో జారీచేసిన సదరం సర్టిఫికెట్లను ప్రీ అసెస్మెంట్ చేయించాలని ,పెన్షన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోగా, వయోవృద్ధులు తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, తల్లిదండ్రులను చూసే విధంగా ఇదివరకు ఇచ్చిన ఉత్తర్వులు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులు తిరిగి రాకుండా సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కొంతమంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, వారికి సమయం పడుతుందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. దివ్యాంగులు తప్పనిసరిగా ప్రతినెలా పింఛన్ తీసుకోవాలని ,3 నెలలకు మించి పెన్షన్ తీసుకునేందుకు రాకపోతే పెన్షన్ ఆగిపోతుందని, పెన్షన్ పొందుతున్న వ్యక్తి జీవించి ఉన్నట్లు నిర్ధారణ అవసరమని, అందువల్ల



తప్పనిసరిగా పెన్షన్ తీసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు దరఖాస్తుపై స్పెషల్ గ్రీవెన్స్ అని రాస్తే త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. ఆర్డీవోలు కిందిస్థాయిలో తహసిల్దార్ కు సైతం అలాంటి ఆదేశాలు జారీ చేయాలని చెప్పారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా సంక్షేమ



అధికారిణి కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కి హాజరయ్యారు.

# మురికి కాలువలను శుభ్రం చేసి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

**సిపిఎం పార్టీ చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి**

చిట్యాల, మార్చి 22, (వార్త వేదిక సూర్య): గుండ్రాంపల్లి గ్రామంలో జాతీయ రహదారి రోడ్డు ప్రక్కన ఇరువైపులా మురికి కాలువలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడి శాశ్వత పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురికి కాలువ నిర్మాణాలు సరిగ్గా లేకపోవడం మూలంగా వర్షాలు వచ్చినప్పుడు మురుగునీరు చేరి దోమల కారణంగా ప్రజలకు వివిధ రోగాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గత సంవత్సరం 2024 జూలై 8వ తేదీన గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రివర్యులు గారు గుండ్రాంపల్లి గ్రామానికి



వచ్చిన సందర్భంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇరువైపులా మురికి కాల్వ నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతూ మంత్రిగారికి మెమోరాండం సమర్పించి వారి దృష్టికి తీసుకువచ్చిన సందర్భంలో మంత్రిగారు వెంటనే నిర్మాణాలు చేపడతానని హామీ ఇవ్వడం జరిగిందని నేటికీ పరిష్కారం కాకపోవడం మూలంగా ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, మారగోని మారయ్య, బత్తుల నరసింహ, కోయగూర మారయ్య, రాచకొండ ఐలయ్య, కంకల సత్యమ్మ, మమత, బంద మంగమ్మ, లక్ష్మి ప్రసన్న, నవీన్, బొడిగె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సినీ వార్తలు

## ప్రభాస్‌కి అన్నయ్యగానా...?

పాన్ ఇండియాలో ప్రభాస్ ఎంత పెద్ద స్టార్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. అతడి కటౌట్ కూడా అలాంటిం దే. అందుకే ఇండియాలో



ఎంత మంది స్టార్లు ఉన్నా? ప్రభాస్ మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమే. అతడు పాన్ ఇండియాకి కనెక్ట్ అవ్వడానికి కూడా ప్రధాన కారణం ఆ కటౌట్ కూడా ఒకటి. సాహెూ చిత్రం సౌత్ లో ఫెయిలైనా నార్త్ మార్కెట్ లో మాత్రం సంచలన వసూళ్లు రాబట్టినప్పుడు మరోసారి డార్లింగ్ స్టామినా ఏంటన్నది అర్దమైంది. అటుపై సలార్,కల్కి 2898 లాంటి బ్లాక్ బస్టర్లతో మరింత స్ట్రాంగ్ అయ్యాడు. ఇప్పుడా భారీ కటౌట్ తో సంచలన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ చిత్రానికి రంగం సిద్దం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రభాస్ కాఫ్ గా కనిపించనున్నాడు. సందీప్ మార్క్ యాక్షన్ థ్రిల్లర్ ఇది.

ఇందులో నెక్స్ట్ లెవల్ యాక్షన్ ఉంటుందని ఇప్పటికే హింట్ కూడా ఇచ్చేసాడు. మరి అలాంటి కంటెంట్ లో సంజయ్ దత్ కూడా భాగమైతే ఎలా ఉంటుంది? అందులోనూ ప్రభాస్‌కి అన్నయ్య పాత్రలో ఖల్ నాయక్ కనిపిస్తే ఇంకెలా ఉంటుంది? వెండి తెరపై అది అద్భుతమే కదా. ఇప్పుడా ఛాన్స్ తీసుకోవడానికి సందీప్ రెడ్డి వంగా సిద్దంగా ఉన్నట్లు సన్నిహితుల సమాచారం. ప్రభాస్‌కి అన్నయ్య పాత్రలో సంజయ్ దత్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ప్రభాస్ వయసు.. కటౌట్ ఆధారంగా సంజయ్ దత్ అయితే పక్కాగా సరితూగుతాడని సందీప్ భావిస్తు న్నాడుట. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇప్పటికే సంజయ్ దత్ సౌత్ సినిమాల్లో నటించడం మొదలు పెట్టిన సంగతి తెలిసిందే.




## ఉగాది స్పెషల్ ప్లాన్స్

ఒకప్పుడు ఉగాది అంటే కొత్త సినిమాల ప్రారంభోత్సవాలతో ఇండస్ట్రీ కళకళలాడేది. ఒక్క రోజులోనే 30-40 సినిమాలైనా లాంచ్ అయ్యేవి. స్టార్ హీరోల చిత్రాలతో పాటు అన్ని రకాల చిత్రాలు లాంచింగ్ లు అయ్యేవి. ముఖ్యంగా చిన్న సినిమాలు ఎక్కువగా ఓపెనింగ్ లు జరిగేవి. అయితే ఇప్పుడా పరిస్థితి లేదు. చిన్న సినిమాలు పెద్దగా నిర్మాణం జరగలేదు. నిర్మాణ వ్యయం పెరిగిపోవడంతో సినిమా నిర్మించడానికి కొత్త నిర్మాతలు ఎవరూ ముందుకు రావడం లేదు. ఉన్న పాతవాళ్లే అలాగే కొనసాగుతున్నారు. కరోనా తర్వాత పరిస్థితి మరింత జఠిలంగానూ మారింది. ఇప్పుడిప్పుడే ఆ పరిస్థితుల నుంచి బయట పడు తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఉగాదికి సినిమా ఓపెనింగ్ లు కనీస స్థాయిలోనైనా ఉంటాయని ఇండస్ట్రీ భావిస్తుంది. అలాగే ఇదే రోజు చాలా సినిమాలకు సంబంధించి నిర్మాణ సంస్థలకు అధికారికంగా అప్ డేట్ ను అందిస్తుంటాయి. మంచి గడియలు చూసుకుని విషయాన్ని మీడియాకి లీక్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో కొన్ని క్రేజీ కాంబినేషన్స్‌కు సంబంధించి విషయాలు తెలిసే అవకాశం ఉంది. ప్రభాస్ హీరోగా రాజాసాబ్,ఫౌజీ తెరకకెక్కుతున్నాయి. రెండు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. అలాగే స్పిరిట్ కి సంబంధించి సందీప్ రెడ్డి వంగా రెడీగా ఉన్నాడు. కాబట్టి ఈ మూడు సినిమాలపై ఆయా నిర్మాణ సంస్థల నుంచి ఏదైనా క్రేజీ అప్ డేట్ రావొచ్చు. అలాగే పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న హరిహర వీరమల్లు, ఓజీ సినిమాల రిలీజ్ విషయంలోనూ క్లారిటీ రావొచ్చు. వీరమల్లు ఇప్పటికే మే 9న రిలీజ్ గా ప్రకటించారు. ఓజీ కూడా రిలీజ్ తేదీ రివీల్ చేసే అవకాశం ఉంది.

అలాగే అక్కినేని ఫ్యామిలీకి సంబంధించిన సినిమాలపై కూడా అప్ డేట్ ఇచ్చే ఛాన్స్ ఉంది. నాగచైతన్య హీరోగా కార్తీక్ దండు ఓ సినిమా చేస్తున్నాడు. అలాగే అఖిల్ లెనిన్ ప్రాజెక్ట్ ....నాగార్జున నటించబోయే సినిమా విషయాలు వెల్లడించే ఛాన్స్ ఉంది.

అలాగే చిరంజీవి నటిస్తోన్న -విశ్వంభర రిలీజ్ ఎప్పుడు? అన్నది క్లారిటీ లేదు. దీనిపైనా క్లారిటీ వస్తుందని మెగా అభిమానులు కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

## అమెరికా తెలుగు సంఘం (నాట్స్) 8వ కర్టెన్ రైజర్




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) 8వ తెలుగు సంబరాలు ఈవెంట్ కు సిద్ధమవుతోంది. జూలై 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఈ ఉత్సవాలు అమెరికాలోని టంపాలో జరగనున్నాయి. తాజాగా హైదరాబాద్ లో నాట్స్ 8వ తెలుగు సంబరాలు కార్యక్రమ కర్టెన్ రైజర్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సంబరాలు కాన్ఫరెన్స్ కన్వీనర్ అండ్ పూర్వపు చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేనిలు అమెరికా నుండి విచ్చేసి మీడియా సమావేశం నిర్వహించారు. నటి జయసుధ, ఆమని, దర్శకులు హరీశ్ శంకర్, మెహర్ రమేష్, సంగీత దర్శకుడు తమన్, గీత రచయితలు రామజోగయ్య శాస్త్రి, చంద్రబోస్, కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాట్స్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని మాట్లాడుతూ - నాట్స్ అంటే సేవ, భాష ..ఈ రెండు పదాలు గుర్తుకువస్తాయి. అమెరికాలోని తెలుగు వారికి అండగా నిలబడేందుకు 2009లో ఈ ఆర్గనైజేషన్ ను స్థాపించాం. మనకు ఇక్కడ ఏదైనా ఆపద వస్తే స్నేహితులు, బంధువులు ఉంటారు. కానీ అమెరికాలో ఉన్న తెలుగువారికి ఎవరూ ఉండరు. వారికి ధైర్యాన్ని ఇస్తూ అండగా నిలబడుతోంది నాట్స్. తెలుగువారు ఎక్కడున్నా వారికి నాట్స్ అండగా ఉంటోంది. నాట్స్ అంటే ఒక ధైర్యం, ఒక నమ్మకం. మన భాష రేపటి తరాలకు అందాలి, వారు మన భాషను తెలుసుకోవాలి. అలాగే ఆపద వస్తే ఆదుకునేందుకు చేయూత ఇవ్వాలి..ఇలాంటి లక్ష్యాలతో నాట్స్ ను కొనసాగిస్తున్నాం. మా సంస్థ 8వ తెలుగు సంబరాలు కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు కవులు, కళాకారులు, నటీనటులు, ఇతర రంగాల ప్రముఖు హాజరుకాబోతున్నారు. మా సభ్యులు కమిటీలుగా 300మంది ఈ ఈవెంట్ కోసం పనిచేస్తున్నారు. 10 వేల మంది తెలుగు సంబరాలు కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నాం. రాబోయో 15 ఏళ్ల వరకు మా నాట్స్ సంస్థ ఎలాంటి అభివృద్ధి దిశలో మరింత సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలో ప్లాన్ చేస్తున్నాం అన్నారు.



## L2E: ఎంపురాన్' అన్ని రకాల అంశాలతో అలరించేలా ఉంటుంది

### మోహన్‌లాల్

మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం L2E ఎంపురాన్'. చిత్రాన్ని ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మురళీ గోపి కథను అందించారు. ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా మార్చి 27న మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో శనివారం నాడు చిత్ర యూనిట్

ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ మాట్లాడుతూ .. 'మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న దిల్ రాజు గారికి థాంక్స్. 47 ఏళ్లుగా ఈ సినీ ఇండస్ట్రీలో నా ప్రయాణంలో తెలుగు చిత్ర సీమతో ఎంతో అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు గారితో నటించే అదృష్టం నాకు కలిగింది. తెలుగు ప్రేక్షకులు చూపించే ప్రేమ ఇంకెక్కడా దొరకదు. ఇండియాలోనే టాలీవుడ్ ది బెస్ట్ ఇండస్ట్రీగా ఉంది. కేరళలో మేం అన్ని భాషల చిత్రాలను చూస్తాం. ఇప్పుడు మా సినిమాల్ని కూడా అన్ని భాషల వాళ్లు చూస్తున్నారు. ఇప్పుడు మేం పాన్ ఇండియా వైడ్‌గా చిత్రాలను చేస్తున్నాం. సినీ లవర్స్ అందరి కోసం మేం మూవీస్ తీస్తున్నాం. పృథ్వీరాజ్ ఈ చిత్రంతో తెరపై అద్భుతం చేశారు. మేం ముందుగా లూసిఫర్‌ను మూడు పార్టులుగా తీయాలని అనుకున్నాం. ఎంపురాన్ బ్లాక్ బస్టర్ అయితే.. మూడో పార్ట్‌తో మళ్లీ వస్తాం. రెండేళ్లుగా ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డాం. సుజిత్ కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. పొలిటిక్స్, యాక్షన్, ఎమోషన్స్, ఎంటర్‌టైన్మెంట్ ఇలా అన్ని రకాల అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి. అందరినీ అలరించేలా మా సినిమా ఉంటుంది. మార్చి 27న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

### ఎమోషనల్ మూవీ?

## 'నాన్నా మళ్లీ రావా..!'

తెలుగులో మరో హార్ట్ టచింగ్ మూవీ రాబోతోంది. కమల్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్దేష్ దర్శకత్వంలో, డా. ఉమారావు నిర్మాణంలో సత్యప్రకాష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మూవీ 'నాన్నా మళ్లీ రావా..!'. సత్యప్రకాష్, ప్రభావతి, రిత్విక్, హారిక, శిరీష తదితరులు నటించిన ఈ మూవీ ప్రివ్యూ షో హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ప్రదర్శించారు. 'నాన్నా మళ్లీ రావా..!' ప్రివ్యూ వీక్షించిన అనంతరం పలువురు భావోద్వేగానికి గురయ్యారు. సినిమా చూస్తున్న సమయంలో కన్నీళ్లు ఆగలేదని చెప్పారు.

ఈ సందర్భంగా ప్రధాన పాత్రలో నటించిన సీనియర్ నటుడు సత్యప్రకాష్ మాట్లాడుతూ.. "ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు గ్లిజరిన్ పెట్టుకోకుండానే ప్రతి రోజు తనకు కన్నీళ్లు వచ్చాయి. సినిమా షూటింగ్ అని కాకుండా తనకు జరుగుతున్న నిజ సందర్భాల్లాగే తాను ఫీలయ్యాను, దీనికి కారణం దర్శకుడు నిర్దేష్ గారి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం కారణం. ఇలాంటి సినిమాలు అరుదుగా వస్తాయి, కుటుంబ సమేతంగా చూడగలిగే దర్శకుడు తీర్చిదిద్దారు" అని తెలిపారు.




## అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నిందితులు అరెస్ట్

- కేజిన్నర గంజాయి స్వాధీనం
- కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలింపు
- నిందితుల వివరాలు వెల్లడించిన నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి




**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 22(వార్త వేదిక సూర్య):** అక్రమంగా గంజాయి విక్రయిస్తూ ఇద్దరు నిందితులు పట్టుబడిన సంఘటన చోటుచేసుకుంది. నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కమలేశ్ పాల్ తండ్రి సీతారాం పాల్, వయస్సు 25 సం,, లు, కులం పాల్, వృత్తి ఐస్ క్రీమ్ వెండర్, నివాసం రోషన్ పూర్, ఖగా మండలం, ఫతేపూర్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం అని ప్రస్తుత నివాసం రామన్నపేట, యాదాద్రి భువనగిరి జిల్లా, నిర్భయ సింగ్ తండ్రి ప్రహ్లాద్ సింగ్, వయస్సు 27 సం,, లు, కులం పటేల్, వృత్తి ఐస్ క్రీమ్ వెండర్, నివాసం శివపూరి, ఖగా మండలం, ఫతేపూర్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం అని ప్రస్తుత నివాసం రామన్నపేట, యాదాద్రి భువనగిరి జిల్లా వీరిద్దరూ గంజాయి తాగుతూ అట్టి గంజాయి కి బానిసలు అవ్వడమే కాకుండా గంజాయిని విద్యార్థులకు, యువకులకు మరియు లారీ డ్రైవరు లకు అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి ఒక టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ మరియు రూ.37,500/- విలువ చేసే కిలోన్నర గంజాయి స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు చిట్యాల ఎస్ఐ మరియు సిబ్బంది శనివారం ఉదయం 08:00గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు చిట్యాల గ్రామ శివారులో భువనగిరి రోడ్డు వైపు గల పంజాబీ ధాబా సమీపంలో నిందితులు చిట్యాల చుట్టు ప్రక్కల ఉన్న కాలేజి స్టూడెంట్స్ కు మరియు అవసరం ఉన్న వ్యక్తులకు, లారీ డ్రైవర్స్ కు గంజాయి అమ్ముతున్నారని సమాచారం అందడంతో చిట్యాల ఎస్ఐ ఎన్.ధర్మ, వారి సిబ్బందితో యుక్తముగా చిట్యాల గ్రామ శివారు లో భువనగిరి రోడ్డు వైపు గల పంజాబీ ధాబా దగ్గరకు వెళ్ళగా అక్కడ అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను పట్టుబడి చేసి వారిని విచారించగా అట్టి నిందితులు ఉత్తరప్రదేశ్ నుండి ఇక్కడికి వచ్చి ఇక్కడ ఐస్ క్రీమ్ లు అమ్ముతూ జల్సాలకు అలవాటు పడి ఐస్ క్రీమ్ అమ్మట ద్వారా వచ్చే పైసలు వారి సుఖాలకు సరిపోకపోవడం తో సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం ఉత్తరప్రదేశ్ కు చెందిన పంకజ్ నుండి రూ.37,500/- విలువ చేసే కిలోన్నర గంజాయి కొనుగోలు చేసి మోటార్ సైకిల్ పై ఇక్కడికి వచ్చినట్లు, ఆ గంజాయిని చిట్యాల గ్రామ శివారులో గల పంజాబీ ధాబా దగ్గరలో గంజాయి తాగే వారికి చిట్యాల చుట్టు ప్రక్కల ఉన్న కాలేజి స్టూడెంట్స్ కు మరియు అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయిని చిన్న చిన్న పాకెట్ల లో తయారు చేసి అమ్మాలని చూసినట్లు గుర్తించి అరెస్ట్ చేసి విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వెల్లడించారు. ఈ నేరంలో వారిపై క్రైమ్ నెంబర్. 80/2025 U/s 8 (C) 20(b)(ii)(B), 29 of NDPS Act-1985 Amendment Act 2001 ప్రకారంగా చిట్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరిచారు.

ఈ కేసు ను నల్గొండ డిఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సిఐ కె.నాగరాజు ఆద్వర్యంలో చిట్యాల ఎస్ఐ ఎన్.ధర్మ మరియు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పాషా, మధు, మల్లేష్, కానిస్టేబుల్ ఖలీమ్, నాగరాజు మరియు గణేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేసినా, అమ్మినా, మరియు ఎవరైనా వినియోగించినా/వాడినా ఉపేక్షించేది లేదు: జిల్లా ఎస్పీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని, గంజాయి, సరఫరా, అమ్మే వ్యక్తుల పైనే కాకుండా, సేవించే/వినియోగించే వ్యక్తుల పైన కూడా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

గంజాయి, మాదక ద్రవ్యాలు విక్రయాల గురించి గాని, సేవించే వ్యక్తుల గురించి, ఏ రూపంలోనైనా మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిసిన వెంటనే, డయల్ 100 మరియు డయల్ 8712670266 ద్వారా లేదా నేరుగా మా పోలీసు సిబ్బందికి లకు తెలియజేయవచ్చును. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు, పోలీసు వారికి సహకరించి, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**